Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS TUESDAY, 2-5 1944 No 27

జర్మనీ ప్రాంగణంలో సోవియట్ సేన

మిగతా సోవియెట్ భూభాగ ఆక్రమణకు త్వరలోనే రెడ్ఆర్మీ విజృంభణ

మాస్కో, ఏప్రిల్ 30:

మే నెలలోపునంతాటికి రష్యనుసేనలు బాల్టిక్ సముద్రతీరాన రాష్ట్రాలద్వారా, పైటోలస్కద్వారా, నుమీలియాలో దిగువన యున్నదాంటాలద్వారా, పశ్చిమ యూరోపు నిటాలు రంగంలో ప్రవేశించగలవారు, పైపే (స్మర్నీ) పరివారంలోకి చేరగలిగినవరు మన్నోక్లోని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు శీఘ్ర ఆక్రమణ కీనిచ్చుకొన్నట్లుగా మాత్రమే సోవియట్ సైన్యాలు మిగిలివున్నవి భూభాగాలకి విస్తారం చేకూర్చడానికి జర్మను భూభాగంలోకి బాగా చొచ్చుకుపోయి యుద్ధం సాగించడానికి రెడ్ ఆర్మీ సంసిద్ధపడుచున్నది.

ఇప్పటికి ఏ మిది రోజులనుంచీ రష్యన రంగంలో స్పష్టపరి శూన్యస్థితి త్వరలోనే తొలగిపోనున్నదని రష్యను పత్రికలు వ్రాస్తున్నవి "ఇజ్వెస్టియా" పత్రిక ఇలా వ్రాస్తున్నది

"ఇప్పుడు రెడ్ ఆర్మీ ఎక్కడ దెబ్బతీయబోతున్నదని జర్మనులు ఊహించడానికి యత్నిస్తున్నారు. జర్మనులు ఏ ఉపాయ కోసం ఎదురుచూస్తూ భయపడుచున్నారో ఆ ఉపాయాలనే వారు ఎదుర్కోవలసి వస్తుంది. సెబాస్టోపోల్‌వద్ద నాజీ రక్షణల బలం క్రమేణా క్షీణించి పోయినది. అనేక రక్షణస్థానాలను రష్యనులు ఒక పరుచుకుంటున్నారు. క్రైమియాలోని తమ సేనలను జారిపోయడానికి నాజీలు యత్నిస్తున్నారు. ఉత్సాహంగానే వారి బలం క్షీణించిపోయినది. రుమేనియా రంగంనుంచి వస్తున్నవార్తలు అక్కడ రష్యనులు 'టాంకులను, పిరంగులను విస్తారంగా కేంద్రీకరిస్తున్నట్లు తెలియజేస్తున్నవి. ఇటీవల ఒక సోవియట్ వైమానికుడు లోవ్ నగరంలో ఇళ్లకప్పుల బారునపిరి రాగలిగాడు.

"మార్పు లేదు"

ఈ రాత్రి వెలువడిన సోవియట్ ప్రకటన ఇలా తెలియజేస్తున్నది.

"ఏప్రిల్ 30-వ తేదీన యుద్ధరంగంలో ఎన్నదగిన మార్పులేవీ లేవు బిచ్చ రంగాలలో 37 జర్మన్ టాంకులు ధ్వంసం చేయబడినవి. 50 శత్రువిమానాలు నాశనం చేయబడినవి."

రష్యా-జకస్లవాకియా సంబంధములు

కొత్త ఒడంబడిక

లండన్, ఏప్రిలు 30

రష్యన్ సైన్యములు జకస్లవాకియా దేశములో ప్రవేశించినప్పుడు ఈ రెండు దేశముల సంబంధము ఏవిధముగా నుండునని వివరించుచు సోవియట్ విదేశాంగ ఉపమంత్రి మిస్టర్ సీర్నోగారు పత్రికా ప్రతినిధుల సభలో తెలిపెనని నేడు రాత్రి మాస్కో రేడియో ప్రకటించెను. రష్యా-జకస్లవాకియాల మధ్య ఈ విషయమై ఒక ఒడంబడిక జరిగినట్లు తెలిపెను. యుద్ధ నిర్వహణపర్యంతము యుద్ధ విషయక సంబంధముల అధికారము రష్యా సేనాధికారి అధీనమై వుంటుంది. శత్రు ఆక్రమణనుండి స్వాధీనపరచుకొనిన ప్రదేశములో జకస్లవాకియా ప్రతినిధి బసచేయుదురు. జకస్లవాకియా చట్టమునుసరించి ప్రభుత్వ విధానము నడుపుచు సైన్యములకు సహకరణచేయుట, సోవియట్ సేనాధిపతి అవసరములతోను, సమన్వయించి ప్రభుత్వమును నడుపుట యిలని విధియై యున్నది. విముక్తిగొందిన ప్రదేశమునకు పౌనిక ప్రాముఖ్యత తగ్గిపోగానే యావస్తు అధికారము జకస్లవాకియా ప్రభుత్వము వశము చేయబడును. సోవియట్ సర్వసేనాధిపతికి యావత్తు సహాయము చేయవలసియుండును. ఈ ఒడంబడికకు తమకేవిధమైన అభ్యంతరము లేదని, అమెరికావారు తెలిపినట్లును, బ్రిటిషు వారికిదంతటి ప్రత్యుత్తరము యింకా ఏమీ రాలేదని యీ రెండు ప్రభుత్వములవారూ యీ ఒడంబడికకు ఆమోదించినా లన్న ప్రశ్నకు జవాబుగా చెప్పిరి. రాయిటర్.

ఐర్లాండులో పదార్థముల కొరత

బెల్ఫాస్ట్, ఏప్రిల్ 30:

దిగుమతులపై ముఖ్యంగా ఆధారపడుచున్న ఐర్లాండు ప్రజలకు అనేక పదార్థములు కొరతపడి యిబ్బంది పాలగుచున్నారు. ఇండ్లలో వంట చెరకు లేనందున నవి కూడా లోపించియున్నందున వాటిని ఒకవేళ ఎవరైనా దొంగలు అపహరిస్తారేమో యనే భయంతో చాలామంది పెద్ద కటుంబాలవారు కూడా తమయిళ్లలో నేగృహోపకరణములను ఉంచి మకాములకు వెళ్లుటకు ఏర్పాట్లు చేసుకొంటున్నారు.

రాయిటరు.

సామ్రాజ్య ప్రధానుల సభ

రెండోరంగం సన్నాహాల వివరాలను చర్చిల్ వెలువరుచు

లండన్, ఏప్రిల్ 30

రేపు జరిగే 5, 6 సామ్రాజ్య ప్రధానుల ప్రథమ సభకు బ్రిటిషు ప్రధాని చర్చిల్ గారు అధ్యక్షత వహించి రెండో రంగానికి జరుగుచున్న బ్రహ్మాండమైన సన్నాహాల వివరాలను మిత్రవ్యూహమును తెలియజేస్తారని ఎంచబడుచున్నది ఇండియా కార్యదర్శి యల్. అమెరీ గారు భారతదేశ ముఖ్య ప్రతినిధిగా కాశ్మీరు మహారాజు, సర్ ఫిరోజ్ ఖాన్ నూనుగార్లతోకలిసి యీసభకు హాజరయ్యెదరు. సామ్రాజ్య విషయాలు చర్చకు వచ్చేటప్పుడు ఆలివర్ స్టాన్లీగారు హాజరవుతారు. సామ్రాజ్య ప్రధానుల ప్రథమ సభలో జర్మనికి తెలిపే యుద్ధవిరామ షరతులు యూరోపును బంధవిముక్తం చేసినతరువాత పునరాక్రమణ విషయము ప్రజల ఆహార సమస్య, జర్మనీ ఆక్రమణ ప్రపంచశాంతి సమస్యలు మున్నగునవి బహుశా చర్చకు రావచ్చును సామ్రాజ్యానికి సంబంధించే విదేశాంగవిధానం యుద్ధానంతరం సామ్రాజ్య దేశాల హోదా, ప్రపంచ రాకపోకల సంబంధాలు ఎమిగ్రేషను, మున్నగు సమస్యలు కూడా చర్చకు రాగలవు.

ఈ సామ్రాజ్య మహాసభ యికమీదట తరుచుగా సమావేశపరుచుటకు ఏర్పాట్లు జరుగును. ఆ సభ లండనులోనే జరుగవలెనను నిర్బంధ మేమీ లేదు. ఆసభకు స్థాయి సంఘంకూడా లండనులో స్థాపింపబడును. అధినివేశాలపైన కమిషనర్లు స్థాయిసంఘంలో సభ్యులుగను డొమీనియన్ల కార్యదర్శి అధ్యక్షులుగను నుందురు. జపానుమీద జరుపవలసిన యుద్ధం విషయమై కూడా సభవారు యిపుడు కాకపోతే తరువాతనైనా ఆలోచింతురు. రాయిటరు

ఫిలడల్ఫియా ప్రణాళిక

అంతర్జాతీయ కార్మికసభ ప్రకటన

ఫిలడల్ఫియా, ఏప్రిల్ 29.

ఫిలడల్ఫియా ప్రణాళిక అను దానిని తయారు చేయుటకు అంతర్జాతీయ కార్మిక సభ ఆమోదించెను. జాతిమత విభేదములు లేక ప్రతివ్యక్తి ఆర్థిక ఆధ్యాత్మికాభ్యున్నతిని బడయుటకు అవకాశ ముండవలయునని ఈ ప్రణాళిక మూలసూత్రము, జాతీయాంతర్జాతీయ ఆర్థిక ఏర్పాటు ఈ ప్రణాళికాదర్శముల ఆచరణకు అవకాశములు కల్పించునట్లుగా చేసినగాని అట్టి పరిస్థితులు ఏర్పడవని ఈ సభవారు నమ్ముచున్నారు. ఈ ప్రణాళికకు అవసరమైన ముసాయిదా తయారుచేయుటకు ఒక కమిటీకి ఒప్పచెప్పిరి. రాయిటర్.

బొంబాయి డాకు ప్రాంతాలు

వర్తకుల విన్నపం

బొంబాయి, ఏప్రిల్ 29:

బొంబాయిలో యిటీవల ప్రమాదం జరిగిన ప్రాంతం అంతయు మిలిటరీ అధికారులు తీసుకోకుండ చూడవలెనని కోరుచు వైస్రాయిగారికి బొంబాయి వర్తకసంఘ తంతివార్త పంపిరి. ఆ ప్రాంతాన్ని మిలిటరీ ప్రయోజనాలకు ప్రత్యేకించియుంచుటకు ఆదివారంనాడే అధికారవర్గములందు చర్చలు జరుగునని రూఢిగ తెలిసినదనియు, అందుచే వెంటనే తగు చర్య తీసుకొనవలెననియు వారు కోరిరి. ఈ ప్రాంతాలందు ధాన్యం, విత్తులు, బియ్యం, ఇనుము మున్నగు వస్తువుల వ్యాపారం జరుగుచున్నదనియు, నూరేండ్లనుండి యీ ప్రాంతాల భవనాలు స్థలములు యీ వ్యాపారస్థులవి చెందియుండ, అవి కాలిపోయినందున తిరిగి కట్టెదని యిప్పుడు కాకపోతే తరువాత కట్టెదనో నగరానికి చాల నష్టకష్టములు కలుగుననియు వారు విన్నవించిరి.

అ. ప్రె.

గ్రీసు కొత్త ప్రధానికి చర్చిల్ సందేశం

కైరో, ఏప్రిల్ 30:

బ్రిటిషు ప్రధాని చర్చిల్ కొత్త గ్రీక్ ప్రధాని జార్జెస్ పపాండ్రియోకు ఒక సందేశాన్ని పంపించాడు నూతన మంత్రివర్గాని కాంగ్రెస్ విషయంలో తాను పూర్తిగా సహాయపడదునని చర్చిల్ తెలియజేశాడు.

గాంధిజీ

డాక్టరు రాయిగారు చూచారు

పూనా, మే 1.

నేడు తెల్లవారుఝామున డాక్టరు బి. సి. రాయిగారు ఇక్కడికివచ్చిరి. సుమారు ఆరున్నరకు ఆగాఖాన్ భవనానికి వెళ్లి గాంధిజీని పరీక్షచేసిరి. తరువాత పీరూ, స్వామి ఆనంద్, శాంతికుమార్ ముంగ్రీ దక్కన్ క్వీన్‌లో బొంబాయికి వెళ్లిరి.

డా॥ కె. టి గజ్జార్‌గారు రక్తపరీక్ష నిపుణుడు రేపు మళ్లీ పూనాకువెళ్లి గాంధీజీని పరీక్ష చేస్తారు.

అ. ప్రె.

ఇంగ్లాండులో ఆందోళన

లండన్, ఏప్రిలు 30

గాంధీజీ జబ్బుగానున్న వార్తను యిచ్చిన వార్తా పత్రికలు ఎట్టి విమర్శలు గావించక ప్రచురించెను.—

మరీ ఛాందసమైన టోరీపత్రిక డెయిలీ మెయిలు అనునది, కమ్యూనిస్టు పత్రికయైన డెయిలీ వర్కరు యీ వార్తలను అసలే ప్రకటించలేదు. పలుకుబడిగల శాంతిసంఘమను పార్టీవారు గాంధీజీ దేహస్థితి అభివృద్ధిని నాచించకపోతే వెంటనే వారిని విడుదలచేయాలని ఆందోళనము చేయదలచియున్నారని తెలుస్తున్నది. గాంధీజీకి అంతగా ప్రమాదకరమైన జబ్బులేదనీన్నీ అందువల్ల వారిని విడుదలచేయ వీల్లేదనీన్నీ అమెరీగారు సోరెన్సన్‌గారి ప్రశ్నకు ప్రత్యుత్తరము చెలిపిన 48 గంటలలోగా మహాత్ముని ఆరోగ్యస్థితి ప్రమాదకరముగా నున్నట్లు వార్త తెలిసినందున కామన్స సభ తిరిగి సమావేశమగునపుడు యీ విషయము గూర్చి మళ్లీ ప్రశ్న వేయబడును.

(స్వ. వి)

హాలిఫాక్సు విమానంనుండి బాంబుల పతనం



మేఘమాలికల మాటున తిరుగుతూ, లీప్‌జిగ్ పట్టణంపైన గత డిసెంబరు 3-వ తేదీ రాత్రి ప్రచండమైన బాంబులవర్షం కురిపించిన హాలిఫాక్సు విమానము. ధగ ధగమని పట్టణాన్ని చుట్టెట్టి కాల్చివేసిన ఆ మంటల వెలుగులో విమానంనుండి బాంబులు దిగజారుచున్న దృశ్యం ఇందులో చూడవచ్చు.

కోహిమా యుద్ధం

కమిషనరు బంగాళాప్రాంతాన పోరు మిత్రుల కనుకూలమౌతోంది

సింహళం, ఏప్రిల్ 30.

బ్రిటిషు టాంకు దళమూ, అమెరికా బాంబరు విమానాలూ కొహిమా పొలిమేరలలోని శత్రుసేనలను వెనక్కు తరుముతున్నాయి. నిన్నటి కొహిమా రంగంలో ఎట్టి మార్పు కనిపించలేదు. శత్రుసంహార క్రమం సంతృప్తికరంగా సాగుతోంది. ఇంఫాల్ రంగంలో ఉఖ్రుల్‌కు 5 మైళ్ల లోకి వచ్చేశాం. బిషన్‌పూరు రోడ్డు పరిసరాల్లో ఒక కొండ మనవశమైంది. శత్రువు వచ్చి రెండు దెబ్బలు కొట్టినా మనం వదలి పెట్టలేదు. పాలెల్ ప్రాంతాన మన గస్తీసేనల చుట్టుముట్ట జాచిన శత్రుసేనల వాత మూడింది. ఆరఖాను రంగాన అనేక శత్రుదాడులు మన ఫిరంగుల దాటి రాలేక పోయినవి. అని ఆగ్నేయ ఆసియా కమాండు తెలుపుతోంది.

కోహిమా యుద్ధగతి

14 వ సేన శిబిరం, ఏప్రిల్ 30:

అ. ప్రె. యుద్ధవిలేఖరి మంకేకర్ ఇల్లా వ్రాస్తున్నాడు: కొహిమా పూళ్లో జిల్లా కమిషనరు బంగాళావద్ద మూడురోజులక్రితం ఆరంభమైన పోరాటఫలితం మన నైపుకే మొగ్గుతోంది. నిన్న నీ ప్రాంతమంతటా నిష్క్రియాటకం చేశాంగాని ఇంకా పోరు సాగుతూనేవుంది. శత్రుసేనలనష్టం అపారంగా వుంది. శత్రుబలస్థావరమైన ఖాబూమాపై మన విమానాలు దాడి చేయలేనవి. గాని అదంతా శ్మశానవాటికలా కనిపిస్తోంది సిల్చార్ రస్తానే ఘోరంగా యుద్ధంజరుగుతోంది. 50 మైళ్లదూరాన వాడుకొట్టేసిన వంతెనను మరమ్మతు చేసుకున్నాం.

"ఉదయభానుడు ఎక్కివస్తాడు!"

అ. ప్రె. యుద్ధవిలేఖరి హంఫ్రీస్ ఇల్లా వ్రాస్తున్నాడు: 15 వ జపాను సేనాని రెన్యాయుటానూచి జారీచేసిన హుకుం ఒకటి మనకు చిక్కింది. అందు జపాను పెద్ద ఎత్తులు, విజృంభణ, యుద్ధాన్ని ముగించాలనే వజ్ర సంకల్పం స్పష్టంగా తెలిసిపోతున్నయి. దండయాత్రి చేసే ముందు అనగా 18 వ తేదీన సదరు హుకుం జారీ అయింది. అది ఇల్లా చెబుతోంది. "మన సేనను వంచగలిగిన వాడు దిగివాడే సిందే. భారతదేశంలో ఉదయభానుని, విజయం దగ్గరవచ్చి పడుతోంది. మన సంరంభం చాలాగ్గా తేలిపోతోంది. అందుకల్ల త్వరలోనే విజయశ్రీని వరించి మన సంగ్రామాన్ని ముగించుకోగలం. మన సందేశం, మన కార్యభారం మహత్తరమైనవి. మన శరీరంలోని ప్రతి రక్తపు బొట్టూ, ప్రతి అణువునూ మనలక్ష్యాన్ని పొందటానికి ధారబొయ్యాలి. త్వరితంగానూ, జయప్రదంగాను యుద్ధం ముగించాలనేమాట మనకు తారకమంత్రం కావాలి మనం దెబ్బకొట్టామంటే తిరుగు వుండరాదు దవానలంలా శత్రువుపై కలియాలి. నదులు అడ్డువచ్చినా లంఘిస్తాం. పర్వతాలు అడ్డు వచ్చినా దూకివస్తాం సాంద్రారణ్యాలు అడ్డు వచ్చినా దాటివస్తాం. మనకు ఎదురువచ్చే అల్ప శత్రుసేనను తుడిచిపెట్టేస్తాం. సర్వనాశనం చేసైనా విజయలక్ష్మిని వరించి మనవీరుల ప్రతిభ నినుమడింప చేద్దాం"

ఇంఫాల్‌పై దెబ్బకు సన్నాహాలు

ఆగ్నేయ ఆసియా కమాండు ప్రత్యేక విలేఖరి సింహళంనుంచి ఇల్లా వ్రాస్తున్నాడు: ఇంఫాల్‌పై దెబ్బకు శత్రువు సన్నాహం పడుతున్నాడనేందుకు అనేక నిదర్శనాలు కనిపిస్తున్నాయి. ఇందుకు మనం ఇదివర కెప్పుడో సిద్ధమైవున్నాం శత్రువు అంగబలం క్షీణిస్తోంది అర్థబలం కొరవాపోతోంది అందుకల్ల ఈముప్పు తప్పించుకోవాలంటే ఏదో దెబ్బతియ్యాలి. లేదా ఇంఫాలును జయిద్దామనే పెద్ద ఎత్తున వచ్చుకోవాలి. లేదా ఓటమి వచ్చినా సరేనని వున్నచోటనే పట్టుకూర్చోవాలి లేదా ఇంతకన్న వుత్తమ స్థానాలకు తగ్గి వెళ్లాలి. గతవారమంతా మనసేనలు అన్నరంగాల్లోనూ క్రమంగా శత్రువును కొట్టుకుంటూ వచ్చినయి. శత్రువు పన్నిన వ్యూహాలు తారుమారైనయి.

శత్రువు జిత్తులు

ఆరఖాన్ రంగంలో శత్రువు కొత్తులు విచిత్రంగా వున్నయి ఉద్దూరులో ప్రశ్నలు వేసి మన సైనికులు సమాధానంఇస్తే పైన బడాలని చూస్తున్నారు. మన సేనా తర్కించిన్నది ఒకచోట బెలూచిసైన్యం విడిసివుంది. ఒకనాడు లెల్ల వారుఝామున ఇంకా చీకటిబాగా విడిపోలేదు 'కిన్నే బజ్' అనే కేక మనవాళ్లు విన్నారు కాసేపు సమాధానం ఇవ్వలేదు. మళ్లీ ప్రశ్నవచ్చింది. ఈదిగో బాంబు గురిచేసి కొట్టాడు. బాంబు మనకు పైన తెలియాలంటే తెలుచివాళ్లను మటుకు అడగరాదు బాగా వాడికి బోధపడింది.

3 వేజీ చూడుడు

"సింహళం భారతదేశంతో చేరాలి"

లేకపోతే, బ్రిటిషువారి ఎస్టేటవుతుందని రాజగోపాలాచారిగారి ప్రసంగం

హోటన్, ఏప్రిల్ 29:

చతుర్థ సింహళ భారత కాంగ్రెస్ సభకు వెనకవేలుగావచ్చి సమావేశమైన భారత కార్మికులసభలో తమిళమునప్రసంగించుచు శ్రీ సి. రాజగోపాలాచారిగారిట్లు చెప్పిరి:—

తమ కోర్కెను కొంతవరకు లెగ్గించుకొనుటవరకైనను, సింహళమునందలి భారతీయులు, బ్రిటిషు ప్రభుత్వమునుండి సంపూర్ణాధికారములను పొందుటకు సింహళము గావించుచున్న పోరాటములో చేతులుకలుపవలసియున్నది. తరువాత భారతీయులు సింహళమువారితో పోరాడితమ కోర్కెలను సాధించుకొనవచ్చును. భారతదేశములోగూడ నేనీ సలహా నే యిచ్చుచున్నాను. 'మహమ్మదీయులు కోరుదాని నిచ్చివేయుడు. బ్రిటిషువారు భారతదేశముపై అధికారము వదలుకొనగానే మహమ్మదీయులు తమంతటతామే విభేదములను పరిష్కరించుకొన ముందుకు వచ్చెదరు' అని నేను సలహానిచ్చుచుంటిని. మహమ్మదీయులనుండి రాబట్టగల, సౌకర్యములను బ్రిటిషువారి నుండి రాబట్టజాలము గనుక నేనీ సలహా నొసంగుచుంటిని. భారతీయులకును, సింహళ ప్రజలకునగల విభేదములు యెంతమాత్రము వాస్తవమైనవి కావు. రెండు దేశములకును మధ్య ఒక చిన్న సముద్రముండుటచేత నవి కలిగినవి. ఇంగ్లండుకును స్కాట్లాండుకును మనకంటే యెక్కువ విభేదములుకలవు. సింహళము భారతదేశముతోకలిసి సంపూర్ణ స్వాతంత్ర్యమును పొందవలెను. లేకపోయినచో సింహళము బ్రిటిషువారి ఎస్టేటగును."

పోటీలేకుండ అజీజ్‌గారిని మూడవతూరి కాంగ్రెసు అధ్యక్షునిగా నెన్నుకొన్న విషయమై ప్రస్తావించుచు, పైనారు ప్రతి సంవత్సరము మారుచుండవలెననియు, ఒక సంస్థ చిరకాలము జీవింపవలసినయెడల ఏ వ్యక్తికిని లోబడియుండరాదనియు ఆచారిగారు చెప్పిరి.

'అంతకు పూర్వము శ్రీ ఆచారిగారు కాంగ్రెసు త్రిశతాబ్దము నెగురవేసిరి. తరువాత ఆజీజ్‌గారు అధ్యక్షోపన్యాస మొసగిరి.

హోటన్ వర్తకసంఘమువారు కస్తూరీబాయి స్మారక నిధి కొరకుగాయుండిన 1 వేయి రూపాయలను శ్రీ రాజగోపాలాచారిగారికి సమర్పించిరి. అ. ప్రె.

బ్రిటిషు నిపుణుల రాక నిశ్చయం

రసాయనిక ఎరువుల సభానిర్ణయం

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, ఏప్రిలు 30:

ఈ దేశంలో రసాయనిక ఎరువులు తయారుచేయు ఫాక్టరీలు ఎక్కడ ఎటువంటివి స్థాపించాలో నిర్ణయించుటకు బ్రిటిషునిపుణులను రప్పించుటకు నిశ్చయించుకొనెను. 29 వ తేదీన సభ్యులసభ్యుడు సర్ ఎ. రామస్వామిమదల్యారుగారి అధ్యక్షతను జరిగిన సభయందు పైకోరికగా నిర్ణయించినట్లు తెలియుచున్నది. ఈ ఫాక్టరీలు కేంద్రరాష్ట్ర ప్రభుత్వ స్వంత ఫాక్టరీలుగనే నిర్వహింపబడాలని, అప్పుడే రయితులకు చవుకగ ఎరువులు లభించగలవని ఇండియాప్రభుత్వంవారి ఉద్దేశం.

యంత్రాలు ఎటువంటివి, ఏదేశంనుండి తెప్పించాలో బ్రిటిషు నిపుణులు వచ్చి సలహాచేసినాక నిశ్చయించబడును.

చెడిన మోటారు సామగ్రి

చెడిన మోటారు సామగ్రి విశేషంగా మిలిటరీవాడు పట్టుయిశాఖవారికి పంపిరి. పైవేటు వ్యక్తులవద్దగూడ చాల ఉన్నది. అదంతా యెట్లు వినియోగించాలను విషయం నిర్ణయించుటకు బొంబాయిలో సర్ ఎ. రామస్వామి మదల్యారు అధ్యక్షతను 6 వ తేదీన ఒక సభ జరుగును.

కొత్త ఆర్థికశాఖ

రసాయనిక ఎరువుల సభానిర్ణయం

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, ఏప్రిలు 30:

ఈ దేశంలో రసాయనిక ఎరువులు తయారుచేయు ఫాక్టరీలు ఎక్కడ ఎటువంటివి స్థాపించాలో నిర్ణయించుటకు బ్రిటిషునిపుణులను రప్పించుటకు నిశ్చయించుకొనెను. 29 వ తేదీన సభ్యులసభ్యుడు సర్ ఎ. రామస్వామిమదల్యారుగారి అధ్యక్షతను జరిగిన సభయందు పైకోరికగా నిర్ణయించినట్లు తెలియుచున్నది. ఈ ఫాక్టరీలు కేంద్రరాష్ట్ర ప్రభుత్వ స్వంత ఫాక్టరీలుగనే నిర్వహింపబడాలని, అప్పుడే రయితులకు చవుకగ ఎరువులు లభించగలవని ఇండియాప్రభుత్వంవారి ఉద్దేశం.

యంత్రాలు ఎటువంటివి, ఏదేశంనుండి తెప్పించాలో బ్రిటిషు నిపుణులు వచ్చి సలహాచేసినాక నిశ్చయించబడును.

హాంకాంగ్, కౌలూన్ మాటేమిటి?

చర్చిల్ వైఖరి చైనాకు తొట్రుబాటు కలిగిస్తుందని అమెరికన్‌పత్రిక విమర్శ

వాషింగ్‌టన్, ఏప్రిల్ 30:

బ్రిటిషుప్రధాని చర్చిల్ ఇటీవల కామన్సు సభలో ఏ బ్రిటిష్‌భూభాగాన్ని అన్యులకు సంక్రమింపచేయడం ఎన్నటికీ సంభవించదని ప్రకటించాడు. అమెరికన్ సైన్స్, నౌకాశ్రయం చెందిన అనధికారపత్రిక చర్చిల్ ప్రదర్శించవైఖరిని ఎద్దేవాచేస్తున్నది.

ఈ పత్రిక ప్రచురిస్తున్న అభిప్రాయం ఇది "చర్చిలు వైఖరికి మేము అన్వయం ఎలా చెప్పగలుగుతున్నామంటే—హాంకాంగ్ నగరంలో కూడా తప్పక ఇదే అన్వయం చెప్పవలసుంది—మేము బ్రిటిషువారికి కౌలుకు ఇచ్చిన ఆశ్రయాలు మాకు తిరిగి రావనే అనుకుంటున్నాము ఇంతేకాదు. హాంకాంగ్ దీవి, కౌలూన్‌ద్వీపభాగం ఈ రెంటినీ చైనాకు ఇవ్వవలసిందే జరగదన్నమాట. కౌలూన్ ద్వీపకల్పాన్ని పూర్తిగా చైనా కిందికి తీసుకుంటామని జనరలిస్మో జంగ్‌కైషేక్ పరిపరిపోతున్నాడు బ్రిటిష్ ప్రధాని చర్చిలు నిర్మొహమాటం ప్రకటన ఇంగ్లండు - చైనా సంబంధాలలో రాబోయే రాపాటును రగిలిస్తుంది."

తూర్పునుండి మనమూ, పడమరనుండి మిత్రులూ జర్మనీని మొట్టవలెను

మార్షల్ స్టాలిన్ మేదిన సందేశం

మాస్కో, ఏప్రిలు 30.

రష్యనుసైన్యం దెబ్బలకు తాళలేక ఫాసిస్టురాజ్యకూడలి పగిలిపోతోందని నేడు మార్షల్ స్టాలిను మే దినోత్సవ సందేశమున తెలియజేశారు. స్టాలిన్‌గ్రాడులో జర్మన్ సైన్యములు దెబ్బతిన్నప్పటినుంచీ రష్యన్ సైన్యములు ఒకదానివెంట ఒకటొకటి విజయములను సాధించినవి. రష్యా ప్రజలు నేడు రష్యన్ సైన్యముల విజయ పరంపరలమధ్య మేదినోత్సవమునకు సమావేశమగుచున్నారు. జర్మనీ కూలిపోవుచున్నదని రుమేనియా, హంగరీ, ఫిన్లాండు, బల్గేరియా గ్రహించుచున్నవనీ, జర్మనీతో తమ సంబంధం తెగ్గొట్టుకుని, యుద్ధం విరమించినగాని వారికి ముక్తిలేదనీ మార్షల్ స్టాలిన్ హెచ్చరిక చేసెను. జర్మన్ ఆక్రమణలోవున్న సోవియటు ప్రదేశమును చూడువంతులుపైగా ఇది పరిశుద్ధపరిచి సోవియట్లు స్వాధీన పరచుకున్నారని తెలుపుతూ దీనికి అమెరికా బ్రిటన్ దేశములు చేసిన సహాయమును పొగడెను. సోవియట్ ప్రదేశమునుండి పూర్తిగా శత్రుసేనలను తరిమివేసి సోవియట్ సరిహద్దులను తిరిగి సంపాదించుటే మన కర్తవ్యము అని స్టాలిన్ తెలిపెను. అంతేకాక—జర్మనీ ఆక్రమణలోనుండే మనకు మిత్రులుగా నున్న పోలిష్-జకస్లవాకియా, తదితర దేశములను విముక్తులను చేయుటకూడా మన ధర్మము.

"అయితే ఈపనిని సాధించుటకు బ్రిటన్-అమెరికా, రష్యా దేశములు కలిసి, తూర్పునుంచి మనమూ, పడమరనుంచి వారూ జర్మనీని మొట్టవలసి యున్నది.

రాయిటర్

ఇటాలియన్ కార్మికులు

నేపుల్స్, ఏప్రిల్ 29.

జర్మన్ ఆక్రమిత ఇటాలియన్ భూభాగంలో నాజీలకు సహాయంగా పనిచేస్తున్న కార్మికులందరు మేదినోత్సవ సందర్భంలో తమతమ పరికరాలను కిందపెట్టి సమ్మె జరుపవలసిందని ఇటాలియన్ కమ్యూనిస్టు సోషలిస్టు పక్షాలవారు ఒక విజ్ఞప్తిచేశారు. దాస్సరిమాల్, ఇటాలియన్ భూభాగాలలోనివారు యుద్ధకృషికి తోడ్పడవలసిందని కూడా వారు ఉద్బోధించారు.

నౌకాయుద్ధం

ఒక జర్మను నౌక ఒక కెనడియన్ నౌకానష్టం

లండన్, ఏప్రిల్ 30.

బ్రిటిషు నౌకాశాఖా ప్రకటన: "జర్మను డిస్ట్రాయర్లకు, కెనడియన్ దళములకు చెందిన తేలికి నౌకలకూ మధ్య శనివారం ఉదయం యుపాంట్ వద్ద యుద్ధంజరిగింది. ఒక జర్మను డిస్ట్రాయరు తగలబడిపోయింది. ఒక కెనడియను డిస్ట్రాయరు నష్టపడ్డది.

శనివారం ఉదయం కెనడియను నౌకలు యుపాంట్ సమీపంలోని ఎల్‌డీ పీర్జేవద్ద శత్రు డిస్ట్రాయర్లను చూసినవి. ఒకటి నాశనం చేయబడింది. మిగతా శత్రుడిస్ట్రాయర్లు పలాయనమైనవి. టార్పెడో దెబ్బవల్ల నష్టపడిన కెనడియను డిస్ట్రాయరు పేరు "అథాబాస్కన్".

విమానదాడులు

లండన్, ఏప్రిలు 30:

అమెరికను విమానాలు లయాన్స్, క్లెర్మోంట్ నగరాలలోని విమానాశ్రయాలపైనా పాస్‌డీకలే పట్టణంలోని మిలిటరీ స్థానాలపైనా ఆదివారంనాడు దాడులు జరిపినవి. 250 మొదలు 500 వరకు విమానాలు ఈ దాడులలో పాల్గొన్నవి. ఈ విమానాలన్ని డోవర్ జలసంధిపైగా చాలా ఎత్తున ఎగిరి వెళ్లినవి. ఫ్రాన్సులో మరికొన్ని లక్ష్యాలపైనకూడా దాడులు జరుపబడినవి.

జర్మను విమానశాఖ

లండను, ఏప్రిలు 30:

బెర్లిన్ నగరంపై శనివారం ఉదయం జరిగిన దాడి అనంతరం కొన్ని ఫోటోగ్రాఫులు సైతం తీసుకురాబడినవి. నగరానికి మధ్యగావున్న జర్మను విమానశాఖ కార్యాలయంనూటి దెబ్బకు గురి అయిందని ఈ ఫోటోలవల్ల స్పష్టపడుచున్నట్లు అమెరికను విమాన కార్యాలయం (లండన్ లోనిది) ప్రకటిస్తున్నది. సైరుతిదిశనుంచి నగరానికివచ్చే రైలుమార్గంపై బాంబులు విస్తారంగా పడినవి.

3 శత్రు విమానాల నష్టం

లండను, ఏప్రిల్ 30.

ఆదివారం ఉదయం బ్రిటిషు పశ్చిమ కోస్తాలోని ఒక పట్టణంపై తీవ్రమైన శత్రు విమానదాడి జరుగుతుండగా బ్రిటిషు ఫిరంగులు విజృంభించి కాల్పులు సాగించినవి.

దేశరక్షణశాఖా మంత్రివర్గ ప్రకటన ఇలా తెలియజేస్తున్నది. "కొన్ని శత్రు విమానాలు నైరుతి ఇంగ్లాండు పైకి వచ్చినవి. వాటిలో మూడు నాశనం చేయబడినవి. శత్రువిమానాలు వేసిన బాంబులకల్ల కొంత ఆస్తి నష్టం సంభవించింది. కొందరికి అపాయాలు కలిగినవి"

లిస్బన్, ఏప్రిల్ 30:

పోర్చుగీస్ ఆర్థికశాఖామంత్రి బ్రిటిషు అమెరికన్ రాయబారకార్యాలయాలలోని వాణిజ్యసలహాదార్లతో సమాలోచనలు జరిపాడు.

కావలెను

వాటాల వ్యాపారము చేయుటకు

బెంగాల్ షేర్ డీలర్స్ సిండికేట్ లిమిటెడ్ తెనఫున కోయంబత్తూరు, బరంపురం, మదరాసు, మైసూరు, బెంగుళూరులందు తెరవబడు యోజన్సీ ఆఫీసులలో మంచి ఆకర్షణీయమైన పదవులపై ప్రతినిధులు కావలెను. వంటనే దిగువ అడ్రసుకు వ్రాసికోవగోరెదము. Mg Director, Bengal Share Dealers Syndicate Ltd Share Dealers House 12 Chowringhee square, Calcutta.

నోటీసు

మచిలీపట్నం మునిసిపాలిటీ

దిగువ తెలిపిన రేట్ల ప్రకారము

1944-45 సం॥నకు కన్సర్వెన్సీ వగైరాలకు ఎన్లు, బండ్లులో లేవారిని సప్లయి చేయుటకు మునిసిపల్ ఆఫీసులో ఎక్జిక్యూటివు అధికారిచేగాని లేక వారిచల్ల అనుమతి పొందిన మరియొకరిచే గాని, 5-5-44 ఉ॥ 11 గంటలవరకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును.

చెత్త, ముక్కిళ్ళబండ్లు సెలకు రు 30/-లు (డ్రైవరు అండ్ ఎద్దు)

పాకీబండ్లు .. సెలకు రు 35/-లు (డ్రైవరు అండ్ ఎద్దు)

కావలసిన వివరములు ఆఫీసు పనిచేయు రోజులలో మునిసిపల్ హెల్తు ఆఫీసరుగారి నుండి తెలిసికొనవచ్చును.

(సం) మహమ్మద్ అన్వర్ హుసేను, కమీషనరు

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

సాలసుగంధితైలం

సర్వమేహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్ల నొప్పులు మొదలగువాటిని ఖండించుటలో వజ్రాయుధం

20 తు॥ డబ్బి రు. 1-12-0 వి. పి. రు. 0-9-0

పి. శి. ఎ. అండ్ కంపెనీ,

ఆయుర్వేద సమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా, మదరాసు ప్రాంతి —7, సీనుమొదలిపిధి, జార్జిటౌన్, పెరెస్టు టాకీస్ ఎదురుగ.

"లివరెక్స్"

పిల్లల కడుపులో బల్లవ్యాధికి

కీ॥ శే॥ కాశీనాథుని

నాగేశ్వరరావుగారు

టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన

శ్రీమద్భగవద్గీత

(తృతీయ ముద్రణము)

వలయువారు

కడ్డరుబైండు సెల రూ. 2-0-0.

ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0

ఆంధ్ర గ్రంథమాల,

పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

ఎడ్వర్డు స్టెట్టినియస్

వాషింగటన్, ఏప్రిల్ 30

అమెరికను విదేశాంగశాఖ సహాయ మంత్రి ఎడ్వర్డు స్టెట్టినియస్ ప్రస్తుతం ఉత్తరాఫ్రికాలో వున్నాడు. అమెరికను రాయబారితో సంప్రతించాడు

ధాన్యం కంట్రోలు ఉల్లంఘనల నతిక్రమించినందుకు శిక్ష

ఏలూరు, ఏప్రిల్ 28

ఈ జిల్లాలోని కృష్ణాజిల్లాకు సుమారు 120 బస్తాల ఉలవలు - పోస్టులు, చోరీ, వగైరా అపరభాగ్యములు రవాణా చేయుచున్నారని, గుడివాడ నివాసులైన దేవ అయ్యన్న, కంచూరు వెంకయ్య అను వారలపై నిన్న పరుగు రవాణాచేసిన పడవ ఆపాబాలపైన ఏలూరు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారి దగ్గర, కేసు దాఖలు చేసినారు.

విగ్యాచి లేదరు కేసు గురు సాక్షులను విచారించిన పిదప, ముద్దాయిలైన అయ్యన్న, వెంకయ్యలకు వరుసగా పుంజాలని విడుదలచేసారు ఉత్తరసాక్ష్యములు వినపడిన మొన్నటికి జనవరి నాలుగులో తీర్పు పుచ్చు సబ్ డివిజనల్ మెజిస్ట్రేటు శ్రీ ఎమ్మార్ ఆచార్యగారు సాక్షులు గారు పడవ ఆపాబాలు తోలుతూ ఉన్నారు ముద్దాయిలకు రు 25 జరిమానా విధించినారు.

గంటల పంచాంగం

తారణ సం॥ వైశాఖ శు॥ దశమి 1944 సం॥ మే 2 మంగళవారం

సూ॥ ద తె 6-7 సుఘ సా 6-0 వర్జ్యం రా 2 50 మొ 4-36 కు.

శు॥ ఏకాదశి మే 3 బుధవారం

సూ॥ ఏ ప్రార్థి పుబ్బ రా 8 37 వర్జ్యం తె 4-34 మొ 6-20 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ వైశాఖ శు॥ దశమి మంగళవారము

ధాన్యం ధరల నిర్ణయం

కృష్ణా, గుంటూరు మొదలగు జిల్లాలయందు ధాన్యపు గరిష్ట ధరలను నిర్ణయించుచు, జిల్లా అధికారు లిటీవల గావించిన ప్రకటన, ఆ ప్రాంతములలో రైతులయందు చాల కలవరమును కల్గించినది అధికారు లీ ధరలను అమలు జరుపుటకు నిశ్చయించినది మొదలు, గుంటూరు చీరాల పట్టణములలో బజారునకు ధాన్యము వచ్చుటయే అరుదైనది. ఆ జిల్లాలయందలి ఇతరపట్టణముల యందును, గ్రామములయందును పరిస్థితు లింతకంటె భిన్నముగనున్నవని తలంచుటకు వీలులేదు. ఈ విధముగనే మరికొన్ని రోజులు సాగునో, చాల పట్టణములయందు త్వరలో నే వ్యవహారములు క్లిష్టమై, ఆహార ధాన్యములు లేక ప్రజలలో హాహాకారములు చెలరేగుటనిశ్చయము

పంటసరకు సమృద్ధిగ నున్న డెల్టా ప్రదేశములలో గూడ, ప్రజ లిట్టి అవస్థలపాలు గావలసి వచ్చుటకు కారణ మెవరు? వ్యవసాయకులా, వర్తకులా, అధికారులా? వీరిలో రైతులు వ్యవసాయేతరులగు ప్రజలకు సరిసమగు ధరలకు తమధాన్యము నందజేయుటకు సిద్ధముగనే యున్నారు. కాని అట్టి ధర బస్తా 1-కి రు 12/- లకంటె తక్కువగ నుండరాదని మాత్రమే వారు దెలుపుచున్నారు. ఆ ధర రు 10-6-0 కు మించరాదని ప్రభుత్వమువారి ఆంక్ష.

అందుచే పట్నాలలో సీపరిస్థితు లేర్పడినదో అధికారులు నిర్ణయించిన రేటు గతరెండుమాసముల లోను బజారునందమములలో నున్న ధరకంటె కూడ తక్కువ.

సాధారణముగ, జనవరి - ఏప్రిలు మాసములలోకంటె తరువాతి నెలలలో ధాన్యపుధరలు కొంత అధికముగ నుండును. అందుకు కారణము, హెచ్చు లాభముల దీయవలెనను రైతుల ఆశకాదు. పంటసరకు నిలవయున్న కొలదీ తరుగు తేలుతుంది. ఆ తరుగుదలచే గల్గిన లోటు భర్తీ కావలెననిన, ధాన్యమునకు హెచ్చుధర రావలెను. లేనిచో రైతును, ధాన్యపు నిలువదారులను చాల నష్టములకు గురియగుదురు. కనుక ఈ ఒక్క కారణము చేతనే అధికారులు, గత నాల్గు నెలలలో నున్న బజారుధరకంటె, ఇకమీద, మరల కొత్త పంటలు వచ్చువరకు ధరను నూటికి 10 హెచ్చింపనైన హెచ్చుగ నిర్ణయింప పలసినది. అటులచేయలేరు గదా, ఇప్పటి బజారు ధరకంటె తక్కువ రేటు నిర్ణయించుట విపరీత మనక తప్పదు.

కాని ప్రభుత్వ లేకట్రాలు చేయ నాశించునది ఒక్క కారణము చేత నే గాదు. గత రెండు సంవత్సరాలలో రైతులు కొను వస్తువుల ధరలు అనేకరెట్లు హెచ్చినవి. బట్టల ధర 4 రెట్లు, కుటుంబానికి నగు ఇతర వస్తువులు 10-15 రెట్లు, పశువుల పెలలు 3 రెట్లు, పశువుల మేత వెలలు మూడు రెట్లు, కూలి మూడు రెట్లు హెచ్చినవి. ఆ ధరలను అధికారులు తగ్గించలేరు. ప్రభుత్వంవారి పరిపుడు నిర్ణయించిన ధాన్యపు రేటు, వెనుకటికంటె నూటికి 75 వంతుల కంటె ఎక్కువలేదు. ఇది సంగ్రామారంభపు రేటుకంటే అధమం రెట్టింపుగానైనా యుండవలెనని రైతులు కోరుచున్నారు. ఇతర వస్తువులవలె మూడు నాల్గు రెట్లు హెచ్చింపుల కోరడంలేదు. ఈ కోర్కె న్యాయమైనదిగాదని యెవరనగలరు? వారి పంట సరకులకు ఆమాత్రమైనా ధర లేకపోతే, రైతుల కుటుంబాలు జీవించటం యెట్లు? వ్యవసాయ పనులు సాగించుకొనునెట్లు? ఈ ప్రశ్నలకు అధికారు లింతవరకు ఏవిధమగు సమాధానము చెప్పగలుగలేదు.

ఇంతేగాదు. పంటసరకుల ధరలు నిర్ణయించడములో అధికారులు అనుసరించుచున్న పద్ధతులుగూడ చాల ఆక్షేపణీయములను విషయమును కాదనుటకు వీలులేదు. ప్రభుత్వమువారు బట్టల ధరల నిర్ణయించునపుడు ఖిల్లు యజమానులను సంప్రదించుచున్నారు. ఇతర పారిశ్రామిక వస్తువుల ధరల నిర్ణయించునపుడాయా పారిశ్రామికులనలహాగైకొనుచున్నారు. అటులనే ఆహారధాన్యముల ధరల నిర్ణయించునపుడు, రైతు ప్రతినిధుల సంప్రదింపవలసినది. కాని ధాన్యపురేటుల నిర్ణయించిన జిల్లా అధికారులుగాని, ప్రజాశాంతి రక్షణలకు బాధ్యతగల రాష్ట్రీయ ప్రభుత్వాధికారులుగాని, ఇంతవరకును, రైతుల ప్రతినిధులను పిలచినటులగాని సంప్రదించినటులగాని కనుపించదు. అట్టి సంప్రదింపులు జరిగియున్నయెడల, ఇట్టి అనాలోచిత మగు ఉత్తరువులు పుట్టియుండవు. అధికారులిపుడైన తాము నిర్ణయించిన రేటును రద్దుచేసి రైతు ప్రతినిధులనాహ్వానించి, అన్నిపక్షముల వారికిని న్యాయమగు ధాన్యపురేటును నిర్ణయించుట సమంజసము.

నాయకులను విడుదల చేయుటం ప్రమాదము

ఇండియా-బర్మా సంఘపత్రిక అవాకులు-చెవాకులు!

లండను, ఏప్రిల్ 30

దౌర్జన్య ఉద్యమాన్ని తక్షణమే ప్రారంభించడం జరగడనే హామీలేనిదే, నాయకులు-శాసనోల్లంఘనోద్యమ త్రిమూర్తులను చెరవిముక్తులు చర్యకు జరపడానికి బాధ్యులైన నాయకులను-విడుదల చేసినట్లయితే, ఇండియా ప్రభుత్వం ఘోర ఆవివేకాన్ని ప్రదర్శించినదవుతుందని ఇండియా-బర్మా సంఘంవారి "ఇండియను అథెయిస్ట్" అనే పత్రిక వ్రాస్తున్నది. ఇంకా యిలాగూడా వ్రాస్తున్నది "ఈ ఘనమైన మొత్తంమీద ఈ విధంగా పరిణమించింది. విడుదల చేయకపోవడం కొంతమంది రాజకీయ వేత్తలను అశ్చర్యపరిచి కావచ్చు కాని విడుదలచేస్తే పరిస్థితులను ఇండియా ప్రభాగించుంది తలిమివేయడానికి ప్రయత్నిస్తున్న నీవలకు పెద్దదెబ్బ ఇండియా ప్రభుత్వం రాజద్రోహాచర్యలను దోసి లగ్గిన్చు"

సజ్జరెడ్డి 'సర్టిఫి'

లండను, ఏప్రిల్ 30.

"సర్టిఫి" అనే బ్రిటిషు సజ్జరెడ్డిను కాలా గోయల క్రతమీ తిరిగి రావలసిందిగా లండనులోని ఇండియా కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

పంజాబు ప్రధాని 'పిల్లతనపు చేష్టలు'

జిన్నాగారి నిరసన

'యూనియనిస్టు' పేరును రూపుమాపు ఉద్దేశ్యము

సైమ్లా, ఏప్రిల్ 29:

నేటిరాత్రి ద్వితీయ పంజాబు ముస్లిం లీగు సమావేశములో జిన్నాగారు ప్రసంగించుచు, పంజాబు ప్రధాని ప్రకటనను తీవ్రముగా విమర్శించిరి. జిన్నా-సికందర్ ప్యాక్టులో రహస్య ఒడంబడిక యుండెనను మాట వాస్తవముకాదనియు, పంజాబు ఆంతరంగిక వ్యవహారములలో జోక్యము కలిగించుకొనమని వాగ్దానము చేసియుండలేదనియు చెప్పిరి. ఎప్పుడు బట్టిన నప్పుడు లీగు పార్టీవారు కొయలిషను మంత్రివర్గ మేర్పడుటకు సదరు ప్యాక్టు అవకాశ మొసంగెననియు, ఒడంబడిక చేసికొనుటకు రెండు పక్షము లవసరమగుట చేత నది ఒడంబడిక కాదనియు, తాను అమలుపరిచెదనని సర్ సికందర్ గారు చెప్పిన మాటలను దానిలో పొందుపరిచిరనియు జిన్నాగారనిరి.

ప్రధాని పిల్లతనపు చేష్టలు

మౌలిక్ ఖిజర్ హయత్ ఖాను వైఖరి పిల్లతనముచేష్టయని జిన్నాగారు వర్ణించి, 'యూనియనిస్టు' అను పేరును రూపుమాపి అంత్యక్రియలు చేయుటయే తన ఉద్దేశ్యమని చెప్పిరి. యుద్ధకృషికి ఆడ్డుతగులుట లీగు ఉద్దేశ్య మెంతమాత్రము కాదని చెప్పుచు, యిట్టి ఆరోపణలు ఇంగ్లండు, అమెరికా ఇండియాదేశ ప్రజల మనస్సులలో విషబీజములు నాటుటకు గావింపబడుచుండెననియు, స్వదేశరక్షణ విషయమున అన్యదేశీయులకు గల ప్రస్తుతకంటె భారతీయులకు యెక్కువ ప్రస్తుతి కలదనియు వారనిరి

'ముద్దగు జరుగుచుండగ, చర్చలు ప్రధానైనవ్యక్తు ఆంగ్లదేశములో ప్రభుత్వము మారెను అప్పుడు ఇంగ్లండు, కెనడా అమెరికాలలో వివాదములు కలిగెనా? ఈ దేశములో రాజ్యాంగ సంబంధములను వివాదము లేర్పడునప్పుడు మనకు దురుద్దేశములనాపాదించుచున్నారు ఇట్టుయిరయెడల అసలు రాజ్యాంగవిధానమునే యెందుకు కట్టిపెట్టకూడదు అని చెప్పిరి.

తరువాత వారు బెంగాలు, సింధు మంత్రివర్గముల నిర్మాణమునగూర్చి ప్రస్తావించి, యిట్లనిరి 'ఒకవంక క్రొత్త ఎన్నికలు జరుగరాదని చెప్పుచు, మరియొక వంక ఈ రాజ్యాంగవిధానమును మీరు అమలుచేయ గోరుచో యెప్పుడు బట్టిన నప్పుడు అట్లు చేయవచ్చును, అని చెప్పుచున్నారు. కాని దానిని అమలుచేయుటలో గారవప్రదముగా అమలుచేయుటకు కొలగింపగూడదు.

వీరసవర్కరు, డా॥ మూంజీగార్లప్రకటనలవిషయమై ప్రస్తావించుచు జిన్నాగారిట్లనిరి:—

లీగు మంత్రివర్గములో కలియువిషయమై పంజాబు హిందూనాయకులు వారి యభిప్రాయముల నడిగినట్లుగ, కలియుట, కలియకపోవుట రాష్ట్రహిందూనాయకులకు వదలివేయబడినట్లును ఈ ప్రకటనలు సూచించుచున్నవి తప్పని సరియైనప్పుడెల్ల హిందువులు లీగు మంత్రివర్గములో చేరవచ్చునని యిదివరకే నిర్ణయింపబడినది గనుక లీగు కొయలిషను మంత్రివర్గ నిర్మాణము తప్పని పరియగునట్లు చేయుట మహమ్మదీయుల కర్తవ్యమైయున్నది. అ. ప్రె.

జిన్నా తీవ్రఖండన

పంజాబు ముస్లిం లీగు సభవారు క్యాప్టెన్ షౌకత్ హయాత్ ఖానుగారి బర్తర్వునకు సంబంధించిన తీర్మాన మామోదించిన తీర్మానమును మాలిక్ బర్కత్ అలీగారు ప్రతిపాదించిరి. షేక్ దిల్దార్ సాహెబుగారు సమర్థించిరి.

జిన్నాగారు తీర్మానముపై మాట్లాడినదు, ఖంగ్రెసులో కొక్కనిబర్తర్వు చేయుటకు న్యాయశాస్త్రరీత్యా గవర్నరుకు అధికారము కలదాయని ప్రశ్నించిరి. 'ఇట్లు బర్తర్వుచేయుట ప్రజాస్వామిక ప్రభుత్వ సూత్రములకు కేవలము విరుద్ధము గనుక యిట్లు అధికారమును వినియోగించుట కష్టమే. నాయకుల ఖానును క్షమించుటకు వర్తమానమైకొనబడెనా? అని జిన్నాగారనిరి.

జిన్నాగారు తమ ఉపన్యాసములో మూడు విషయములు తెలిపిరి. (1) మంత్రివర్గమునకు సమష్టి బాధ్యతకలదు ఒక్క మంత్రిని బర్తర్వు చేయుట రాజ్యాంగ విధాన సమ్మతి మనా అను మ్యూ అ. ఖాన్ సమస్య ఉత్పన్నమగుచున్నది రాజ్యాంగ విధానం రీత్యా దుర్మార్గపు వ్యాఖ్యగానిలుచుటవలదరుదు.

(2) మంత్రిని గానిచిన ఆరోపణల నన్నిటిని గవర్నరు తెలిపి, మంత్రి ప్రతిపాదము పెట్టుకొనుటకు అవకాశ మనుగవలెను.

(3) ఈ సందర్భమున ప్రధాని విగ్యాత్ మీదికి అలక్షము తన బాధ్యతను తప్పించుకొనరాదు. అన్ని సంగతులు తెలుపుచు ఆయన ప్రకటన చేయవలెను. లీగు పట్ల అభిమానము కలిగియుండుటచేత ఏ ఒక సారున గవర్నరు విశేషాధికారముల నాశ్రయముగా గొని మంత్రివర్గర్తన్ చేయించరని ప్రజలకు అనుమానము కల్పడినదన్నది అంత్రిలో జరిగిన సంగతులను గవర్నరు తనకు తెలిపినవి కూడ రహస్యములు గొప్ప మంత్రి సంప్రదాయము కలదాయన, ఇప్పుడాయన ప్రకటనను అనుసరించి భవిష్యత్ పాదుచేసినంగుటగాను గవర్నరు బర్తర్వు చేయవలెను. అ. ప్రె

భారతదేశంలో క్షామ పరిస్థితులు

సర్ వాట్సన్ గారి వ్యాసం

లండను, ఏప్రిల్ 30.

కలకత్తా స్టేట్స్‌మన్ పత్రికకు పెనుకసంపాదకులుగా నుండిన సర్ ఆర్చిబాల్డ్ వాట్సన్ గారు సంపాదించిన "భారతదేశంలో క్షామం" గూర్చి ఈ పత్రికలో వ్రాసిన ఒక దీర్ఘ వ్యాసమును యీ విధముగా ముగించిరి. ఆహార సమస్య భారతదేశమంతటికి సంబంధించినది. వివిధరాష్ట్రాల మధ్యన్న పర్తులు పోటీలు ఉండుటకల్ల అన్ని రాష్ట్రాలకు అహారధాన్యములు సమముగా కేంద్ర ప్రభుత్వం లేక మరే ప్రభుత్వమూ అందజేయజాలదు. దేశములో యీస్థితికి వేరే ముఖ్య కారణాలు లేకపోతే గడ 30 యేండ్లుగా భారతదేశంలో పంటలు సాగు అయ్యే భూమి విస్తీర్ణం మార్పులేకుండా ఒకరీతిగా ఉన్నది. అయితే జనాభా మాత్రం 8 కోట్లు హెచ్చింది. బెంగాలులో బియ్యం పంట 1939 సం॥లో సామాన్య సంవత్సరంలోకంటె తగ్గిపోయెను భారతదేశ ప్రజలకు వలయునంత ఆహారం దేశంలో ఉత్పత్తి కావడంలేదు. వ్యవసాయము అభివృద్ధి కాకపోయినా లేక జనసంఖ్య తగ్గకపోయినా దేశమున యీ క్షామ పరిస్థితు లపుడపుడు తప్పక ఉదయించును. ఆహారోత్పత్తి ఎక్కువ జేయటానికి భారత పారిశ్రామికులు ఆర్థికవేత్తలు ఒక 20 యేండ్ల ప్రణాళిక ఆలోచిస్తున్నారు. అది ఒక వేళ సాధ్యమైనమా భారతదేశ జనాభా ఒరవక పెరుగుతూ ఉన్నట్లయితే ఆహార పదార్థము లెంత ఎక్కువగా పండినప్పటికీ చాలకయే పోవచ్చు. క్షామచ్ఛాయలు భారతదేశంపై ఎప్పుడు అలుముకొనే యుంటున్నవి. ప్రతిష్టంభన పరిష్కారం ఎంత దుస్సాధ్యంగా ఉందో క్షామ నివారణ కార్యముకూడా అంత దుస్సాధ్యముగనే కన్పిస్తున్నది.

కొహిమా యుద్ధం

18 కోటీ తరువాయి

ఇంఫాల్ మైదానంలో

యుద్ధరంగ అగ్రభాగాన మన విమానం ఒకటి దిగవలసియుండి. శత్రు విమానాలు పడగట్టి దాని బాపుసవచ్చి వాలి యెనర మొదలుపెట్టినయి ఈ యుద్ధం అంతా 8 వేల అడుగుల యెత్తున. అని ఫిరంగుల కాల్పు మొదలు పెట్టినయి మొదటి దెబ్బతోనే మన పని అయిపోయిందా అనిపించింది శత్రువు 30 దెబ్బలు కొట్టినా మనం క్రిందపడలేదు. మన విమానంలో 15 మంది భారతీయులు, గుర్కాలువున్నారు. చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. రేడియో ఆపరేటరుకు దెబ్బతగిలినా వార్తలు పంపుతూనే వున్నాడు. మన విమానం క్రిందుగా యెగరటంలో ఒక రెక్క చెట్టుకు తగిలి ముక్క విరిగిపోయింది. అయినా జాగ్రత్తగానే దిగాం. దిగేదిగటంతోనే మన ఆంబ్యులెన్సు దళం వచ్చి వైద్యసౌకర్యాలు అందుకొంది. ఒకనికి మెడ ఎముకదగ్గర గుండుదూరింది. ఒకడికి కాలువిరిగింది. మన విమాన చోదకుడు చాలా ధైర్యంగా ప్రవర్తించాడు.

శత్రు నౌకలు బయటికి రాలేదు

భారత నౌకలు చిన్నచిన్నవి శత్రుప్రాంతాల్లోపోయి హింసిస్తున్నవనీ, బర్మా రంగంలో శత్రునౌకలు ఇంకా తమకార్యక్రమానికి ఉపక్రమించలేదనీ భారతనౌకా పరికీలకుడొకడు వ్రాస్తున్నాడు.

అస్సాంలో టైఫు మెషిన్లు

ప్రయోజనము యజమానులను అవసరం లేదని ప్రస్తుత్వంవారనడమన్న టైఫు మెషిన్లన్నీ ప్రభుత్వపరం జేయ్యాలనీ, అట్లా చెయ్యకపోతే బలవంతంగా లాక్కుంటారనీ అధికార ప్రకటన చెబుతోంది.

చేపల పరిశ్రమకు కేంద్ర కార్యక్రమం

ఢిల్లీ, ఏప్రిలు 30

ఇండియాలో చేపల పరిశ్రమను సాధన వృద్ధిచేయుటకు కేంద్రం కార్యక్రమమును, రాష్ట్రాలకు సర్వే సైంటిస్టుడు డా॥ సునిప్రసాదుగారు సలహాలు చేసారి దీనిని కేంద్రస్థాయిన కమిటీ పరిశీలనకు పంపిరి.

యుగోస్లావియాలో కొత్తజర్మను ముట్టడి

మార్షల్ టిటోకు సేనల వీర ప్రతిఘటన

లండన్, ఏప్రిల్ 30

ఏడ్రియాటిక్ తీరంవద్ద స్ప్లిట్ అనే రేవుకు దాదాపు 40 మైళ్ల దూరంలో వున్న బ్రాచ్ అనే పట్టణాల మధ్య 60 మైళ్ల పొడవుగల రంగంలో జర్మన్ సేనలు కొత్త ముట్టడి ప్రారంభించినవని స్వతంత్ర యుగోస్లావ్ రేడియో మార్షల్ టిటోకార్యాలయం నుంచి పలువడిన ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్టు చేసింది. అదనపు టాంకు, కాల్బలదళాల సహాయంతో జర్మనులు దాస్యవిముక్త భూభాగంలోకి చొచ్చుకురావడానికి ప్రయత్నించారనీ, వారి ప్రయత్నాలు విఫలమైనవని కూడా ఇదే ప్రకటనద్వారా తెలుస్తున్నది. బిహాచ్-డ్రిన్ రైలుమార్గంలోని గ్రామాలను జర్మనులు కొల్లగొట్టి, తగులపెట్టారు ప్రజలను కాంసెంట్రేషన్ క్యాంపులలో పేరారు."

యుగోస్లావీ సేనలు నిడ్జెట్ అనే గ్రామాన్ని పట్టుకున్నప్పుడు, 70 టర్నల్ సరుకుతో పోతున్న ఒక జర్మను నౌక పట్టుబడింది. మరొక చిన్న ప్రయాణికపు నౌక కూడా వీరికి చిక్కింది. జర్మనులు మాంటినీగ్రోలోకి అదనపు సేనలను లెక్కన్నారు యుగోస్లావ్ సేనలు అండ్రిడెవికా ప్రాంతంలోని శత్రుస్థానాలన్నిటినీ వశపరచుకున్నవి యుగోస్లావ్-బల్గరియన్ సరిహద్దులో మెసిడోనియను పరలు బల్గరియను గారిల్లాదళాలతో సంచరిస్తూ పోరాడుతున్నవి. పిరాట్ ప్రాంతంలో ఒక యుగోస్లావ్ బ్రిగేడ్‌దళం బల్గరియన సైనిక నివాసాన్ని నాశనం చేయగలిగింది.

లీగును బలపరుపవలెను

సర్ నాజిముద్దీన్ ఉద్బోధ

జమూల్ (దీహారు) ఏప్రిల్ 29.—

మహమ్మదీయుల సాంఘిక, రాజకీయ మతాభివృద్ధి కంతకును ఒక్కముస్లిం లీగు చాయత వహించునట్లుదేనినప్పుడే సాధారణ మహమ్మదీయప్రజలు లీగు వ్యవహారములలో శ్రద్ధవహించెదరు అని దీహారు నందలి జమూల్‌లో జరిగిన ముస్లిం లీగుసభ కధ్యక్షత వహించిన బెంగాలుప్రధాని సర్ నాజిముద్దీనుగారు చెప్పిరి.

'సం॥రా॥ శాసనసభయందలి మహమ్మదీయులందరు మూడు మాసములలో లీగులో చేరవలెను లేకపోయినచో ముందు శాసనసభ ఎన్నికలలో లీగు పక్షమున నిలుచుటకు వారి కర్హత యుండదు' అని సం॥రా॥ లీగువారు గావించిన తీర్మానమును అన్ని రాష్ట్రీయుల లీగుశాఖలు ఆమోదించుట అవసరమని నాజిముద్దీనుగారనిరి. సర్వదా లీగుధ్యేయమును విచారించి తాము ప్రచారము చేయవలెననియు, లీగు నెడల స్త్రీలకు అభిమానము కలిగించవలెననియు, లీగును విడనాడుచో ఎలితములు అనర్థదాయకముగా పరిణమించునని భర్తలను హెచ్చరించిన చాలమంది స్త్రీలను తా నెరుంగుననియు నాజిముద్దీనుగారనిరి

స్థానిక స్వపరిపాలనా సంస్థలలో మహమ్మదీయులకు ప్రత్యేక ప్రాతినిధ్యము ఉండవలెనని నాజిముద్దీన్‌గారు చెప్పిరి.

అ. ప్రె

ఉప్పు సేరు రూ. 2

గుంటూరు, ఏప్రిల్ 27

ఈ జిల్లాయంతటా ఉప్పుకొరకకుండా ప్రజలు చాలా ఆగచాట్లు పడుచున్నారు. కొన్ని పొరుగూళ్లలో ఉప్పు సేరు 1 కి రూ 2 నుండి 3 వరకు విక్రయింపబడుచున్నది ఉప్పు బస్తా కంట్రోలుధర రూ 15 అయియుండగా యీ పట్టణంలోనే బస్తా 1 కి వంది రూపాయలకు అమ్మబడుచున్నట్లు తెలుస్తున్నది.

(అ. ప్రె)

సమష్టి జుల్మానా

పాట్నా, ఏప్రిల్ 30

ఈ 7 వ తేదీని అనామోల్ బ్లాక్ పోస్టాఫీసులో డబ్బు దోచు యినవి కోచు కొనిపోయిన [illegible] గాంధ్రి ఆమోదించిన విషయములో అధికారులకు సహకారము సరిగా చేయలేదని ఎర్పాంగా [illegible] అనే గ్రామస్థులమీద [illegible] రూపాయలు సమష్టి జుల్మానా విధింపబడింది. అ. ప్రె

డాక్టర్ బీరరాజు మెహరా అనారోగ్యం

బొంబాయి, ఏప్రిల్ 30

డాక్టర్ బీరరాజు మెహరా [illegible] అస్వస్థులై [illegible] నారు

[illegible], ఏప్రిల్ [illegible]

[illegible] లేదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

స్థానిక వార్తలు

మదరాసు, మే 1.

మదరాసు నగరం టాక్సీ డ్రైవరుల సంఘంవారు నిన్న సభచేసి పి. బాలసుబ్రహ్మణ్యి మదల్యారుగారిని అధ్యక్షులుగ ఎన్నుకొనిరి.

పెరంబూరులో కలవల కన్నయ్యచెట్టి హైస్కూలందు వైద్యశాలనీయం దును వేసంగి హిందీ తరగతులు 30 తేదీన ప్రారంభింపబడెను

మద్రాసు సిటి ఆంధ్ర సహకార సంఘము

మద్రాసు సిటి ఆంధ్ర సహకార సంఘసభ నిన్న 29 వ తారీకు శనివారము నాడు యెం॥ వెంకటరావు వుత్తయ్యగారి దేవాలయములో జరుపబడెను. దానికి డాక్టర్ మానికమణిగారు అధ్యక్షతవహించిరి. శ్రీ నవయువ వాలంటీరు సమాజపు బాలురచే ప్రార్థనచే సభ ఆరంభించబడెను. యం. చిన్నగారు, పి. చిన్నడేవిడ్‌గారు, నిప్పట్ల రోశయ్యగారును, నటేశ మొదలియారుగారు తమ గ్రామమునకు వలసిన విషయములనుగూర్చి ముచ్చటించిరి. తమ యొక్క పరిసరములనుండి కల్లుకుకాణమును తొలగించుటకును, తమ బాలురకు రాత్రులయందు పాఠశాలను నెలకొల్పుటకును తీర్మానించుకొనిరి. అంత్యమున అధ్యక్షులు సంఘాభివృద్ధినిగూర్చి ముచ్చటించి ఆసంఘమునకు ధనసహాయముచేయుటకు ఒప్పుకొనిరి. అంత సభకార్య దర్శిగారి వందనములతో జయప్రదముగా ముగింపబడెను.

మరో మిలిటరీ లారీ ప్రమాదం

పి. మూర్తినను (27) అను కీల్పాకు నివాసి 24 రాత్రి పూనమల్లి హైకోర్టులో సైకిలుపైపోతూ మిలిటరీలారీ క్రోసివేయుటచే జనరలు ఆస్పత్రిలో చేర్చబడి నిన్న ఉదయం చనిపోయిరి.

పుష్కరాల హెల్త్ ఆఫీసరు

డా॥ కె. పి. తాయనుగారు, రాజమండ్రి పుష్కరాల సందర్భమున ప్రత్యేక హెల్త్ ఆఫీసరుగ నియమింపబడిరి.

మోసపు దొంగ

ట్రిప్లికేనులో నీలమ్మాళు అను 9 సం॥ పిల్ల సాయంకాలం స్కూలునుంచి యింటికి పోతూపుండగ ఎవరోవచ్చి మేస్టరు పిలుస్తున్నది, తిరిగి స్కూలుకిరమ్మని పిలువగా యి త్రోవలో మెడలో గొలుసు తీసుకు పారిపోయిరి.

రాకపోకలు

మద్రాసు, మే 1:

జిల్లా కలెక్టరు రావుగారు నిన్న సాయంత్రం బొంబాయినుండి వచ్చిరి

వైశ్య వివాహాల శుభలేఖలు

వైశ్యకులజులలో జరుగనుండిన కొన్ని వివాహముల శుభలేఖలలో తమ అనుమతి నందకయే తమ పేర్లను ప్రచురించుచుండిరనియు అది సహింపరానట్టియు సమర్థింపు కానట్టియు, అహంభావ పూరితమైనట్టియు అపచారమనియు ఖండించుచు సర్ ముత్తా వెంకట సుబ్బారావుగారును, రా. సా. సం. భగవంతం గుప్తగారును మాకు వ్రాయుచున్నారు.

"స్వతంత్ర దేశంలో దుర్భర పరిస్థితి"

న్యూయార్కు, ఏప్రిల్ 30.

జనరల్ డగ్లస్ మెక్‌ఆర్థర్‌ను విమర్శిస్తు వ్రాసిన వ్యాసాన్ని ప్రకటించకూడదని అమెరికన్ ప్రభుత్వం ఒక పత్రికపై నిషేధాజ్ఞను అమలుపరిచింది. ఇది "హార్పర్స్ మెగజైన్" స్వతంత్రదేశంలో ఇది గుర్తుగ పర్యాయి చేసిన ఈ పత్రిక ప్రభుత్వ వ్యవస్థను ఖండిస్తున్నది.

80 మంది మరణం

అమెరికాలో గాలివానలవల్ల

వాషింగ్టన్, ఏప్రిల్ 30:

ఏప్రిల్ 9, 16 వ తేదీల మధ్య అమెరికను దక్షిణ రాష్ట్రాలలో అనేక సార్లు గాలివానలు వచ్చి 80 మంది పౌరులు మరణించారు. 721 మంది గాయపడ్డారు. [illegible] సహాయం చేస్తున్నారు.

శత్రు అధీనంలో కోహిమా గ్రామం

11-వ సైన్యం, కార్యాలయం. ఏప్రిల్ 30

[illegible] కొండ మిత్రసేనల స్వాధీనంలో వున్నదనీ, కొహిమా గ్రామం కోహిమాకు 7 మైలు ఉత్తరంగాయున్న మెయిన్ గ్రామం శత్రుఆక్రమణ క్రింద వున్నదని [illegible] ప్రె. యుద్ధవిలేఖరి మంకెంగాయి వ్రాస్తున్నాడు

కొహిమాపై అంతిమముట్టడిని త్వరలో ప్రారంభించవలసి సన్నాహాలు దాదాపు [illegible] అయినవట

మాచిఖండు ప్రాజక్టు

ఒరిస్సావారి షరతులు

సిబ్బంది 20% నియమించాలి

కటకం, ఏప్రిల్ 28:

కొరాపుట్టిజిల్లాలో డొమూహా (మాచి ఖండు) హైడ్రో ఎలక్ట్రికుస్కీమును గూర్చి రిపన్యూమంత్రి ఎ. ఎస్. భానుగారు, రాష్ట్రీయ ప్రచురణ సలహాసంఘ సభలో తెలిపిరి.

చీఫ్ ఇంజనీరు రావు బి. బ్రజనారాయణగారు ప్రాజక్టు వివరాలను గూర్చి యిట్లు తెలిపిరి. జలపాతంగల నది మాచిఖండు ఎక్కువభాగం మదరాసు రాష్ట్రంలోనే ప్రవహించుచున్నది. జలపాతం మాత్రం ఒరిస్సావైపున మదరాసు ఒరిస్సా సరిహద్దులలో నున్నది. ప్రాజక్టు యుద్ధానికి పూర్వం ఫిరలను బట్టి 5 కోట్లనుకని అంచనావేయబడెను. తయారయే విద్యుచ్ఛక్తికి ఎక్కువ ఖర్చు వెంటనే చిన్నరాష్ట్రంలో నుండుటచేతను, ధనశక్తి శిబ్బంది ఉద్యోగులు మదరాసు ప్రభుత్వానికి యెక్కువగ నుండబట్టి మదరాసు ప్రభుత్వంవారు దీని నిర్వహింపతలపెట్టిరి. ఎలక్ట్రిసిటీ రవానా చేయుటకు సిద్ధంగా ట్రాంసుమిషను లైనులు కూడ వారికి గలవు.

ఇప్పటి సూచనల ప్రకారం ఒరిస్సాకు మొత్తం 75000 కిలో వాట్సు విద్యుచ్ఛక్తిలో నూటికి 20 వంతున్న 125 కి. వా. జయపూరు సంస్థానమునకు బిల్కు రేటులో ఒసంగబడును. ఒరిస్సా ప్రభుత్వం వారు యీ విద్యుచ్ఛక్తిని సంబల్పూరు జిల్లాలో జార్సుగడాను గంజాంజిల్లాకును పంపుదురు. రవానా లైనుల ఖర్చు 2 నుండి 3 కోట్లకును. పైగా మదరాసు ప్రభుత్వంవారు నియమించే సిబ్బందిలో నూటికి 20 మందిని ఒరిస్సావారిని నియమింతురు. అ. ప్రె.

జరీవస్తువుల ఎగుమతులు

ప్రభుత్వ నియమములు

సూరత్, ఏప్రిల్ 29:

ఈ క్రింది నియమముల ననుసరించి జరీ వస్తువులను బైటికి ఎగుమతి చేయవచ్చునని ఇండియా ప్రభుత్వమువారు సూరత్ వాణిజ్య సంఘమువారికి తెలియజేసిరి.

రిజర్వుబ్యాంకువారి అనుమతి ఉండిన 1941—42 లో ఎంత ఎగుమతి చేసియున్నారో అంత బంగారు, వెండి, జరీ, నూలును ఇచ్చుట ఎగుమతి చేయుటకు లైసెన్సు ఇవ్వబడును. అయితే ఈ ఎగుమతి సరకులో ఉన్న బంగారం విలువ, మొత్తం సరకు విలువలో 40 వంతులకన్న ఎక్కువ వుంటే లైసెన్సు ఇవ్వబడదు. ఇమిటేషన్ జరీ నూలున్న గడ్డలు 41-42 లో ఎగుమతి కాబడిన దానిలో సగమునకు లైసెన్సు ఇవ్వబడుతుంది. అ. ప్రె.

అబ్దుల్ ఖాయాంగారిపై బహిష్కరణ ఉత్తరవు

ఉపసంహరణ

లాహోరు, మే 1:

కేంద్ర అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ ఉపనాయకుడు ఖాన్ అబ్దుల్ ఖయంఖాన్ గారిపై బహిష్కరణ ఉత్తరవు ఉపసంహరింపబడిందని తెలుస్తున్నది. పంజాబు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి యీ సంగతిని ప్రస్తుతం కాశ్మీరంలోనున్న అబ్దుల్ ఖయంగారికి దెలిపెను. యు. ప్రె

ఒరిస్సా అసెంబ్లీ

కటకం, ఏప్రిలు 28:

ఒరిస్సా అసెంబ్లీ ప్రస్తుత సమావేశాన్ని ఒరిస్సా గవర్నరు ముగింపజేసెనని యీదినం వెలువడిన ప్రభుత్వ ప్రకటన దెలిపెను. అ. ప్రె.

నిషేధాజ్ఞ రద్దు

కటకం, ఏప్రిల్ 28:

జిల్లామేజిస్ట్రేటు అనుమతి లేకుండా కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాల ఆహార విధానమును విమర్శించుటానికి సభలు ఊరేగింపులు జరుపరాదని మార్చి 11 వ తేదీని జారీ అయిన ప్రభుత్వ నిషేధాజ్ఞ యిపుడు రద్దు చేయబడెను. అ. ప్రె.

అనంతపురం

అనంతపురం, ఏప్రిల్ 29:

సేవామందిరమును పారిశ్రామిక కేంద్రముగా చేయుటకు కృషి జరుగుచున్నది. వందేమాతరం ఋషివారణ నిధినుండి శ్రీ శ్యామల్‌దాస్ గాంధిగారు శ్రీ ఎ. వి. ఠక్కరుగారి ద్వారా పనిపేల రూపాయలు ఖాదీ ఉత్పత్తిచేయించుటకు విరాళమును పంపిరి. ఆ మొత్తముతో కల్యాణదుర్గం తాలూకా తిమ్మాపురమునందు ఉత్పత్తికేంద్రము ప్రారంభింపబడినది. పత్రంగమునకు శ్రీ పరిగి కోనప్పగారు రెండువేల విరాళమునిచ్చిరి. రాయలసీమ ఋషివారణ నిధినుండి పారిశ్రామికాభివృద్ధికై రెండువేలు ప్రత్యేకించి ఇవ్వబడినది. (స్వ. వి.)

బందరు

బందరు, ఏప్రిల్ 26:

కృష్ణాజిల్లా సిపాయిలు, సైమానికులు, నావికుల బోర్డువారి బహిరంగసభ శ్రీ కే. బి. సైమన్‌గారి అధ్యక్షతన జరిగెను. అధ్యక్షులు పై తరగతులవారి కుటుంబములకు బోర్డువారు కలుగజేయుచున్న సౌకర్యములను విపులీకరించి వారి కుటుంబముల వారికి దుస్తులను, గడ్డలను పంచిపెట్టిరి. బోర్డు కార్యదర్శిగారు తమ రిపోర్టు చదివిన తర్వాత, కాప్టెన్ ఆర్ గోవిందస్వామినాయుడు, జిల్లా విద్యాశాఖాధికారిగారైన శ్రీ వి. రామచంద్రరావుగార్లు ఉపన్యసించిరి.

శిథిలమైన చర్చిలో అమూల్యగ్రంథాలు

15, 16-వ శతాబ్దాలనాటివి

ఇటలీరంగంలో దొరకినవి

బారి, ఏప్రిల్ 30:

ఇటాలియన్ యుద్ధరంగానికి చెందిన మింటర్నో అనేపట్టణంలో శిథిలమైపోయిన చర్చిభవనంలో 15-వ, 16 వ శతాబ్దాలకు చెందిన అమూల్యమైన గ్రంథాలను ఇద్దరు అమెరికన్ సైనికోద్యోగులైన బకసాన్లెంటు కనిపెట్టారు. ఈ గ్రంథాలన్నిటి విలువ కొన్నిలక్షల పౌనలు వుంటుంది. ఇవి నేపుల్స్ విశ్వవిద్యాలయానికి సంబంధించినవై వుంటవి. ఈ గ్రంథాలన్నీ మొత్తం 176 పెట్టెలలో పేర్చబడి చర్చిలో భద్రంగా పెట్టబడినవి. ఇటలీపై దండయాత్ర ప్రారంభమైనప్పుడు రోమనగరానికి పోకూటిని ఈమింటర్నో నగరంలోని చర్చిలో ఏకోబక కారణంచేత దాచివుంటారు. సుప్రసిద్ధ ఇటాలియన్ చిత్రకారుడు డొనాల్డ్ లారించీవేసిన చిత్రాలు, డాంటే గ్రంథాలు, (1500 సంవత్సరం నాటివి) వున్నవి. ఇంగ్లీషు ప్రింటర్ కాక్‌స్టన్, దచ్చి ప్రింటర్ ఫ్లోర్జిన్ వీరి కళా సామగ్రి కూడా ఇందులో దొరికింది. మిత్రరాజ్యమిలిటరీ పాలకవర్గంవారు వీరిని నేపుల్స్ విశ్వవిద్యాలయానికి ఇచ్చివేశారు.

నెల్లూరు

ఏప్రిల్ 29: శ్రీ శివాజి వార్షికోత్సవము మొన్న నిచట జరిగినది. శ్రీ ఓరుగంటి సుబ్రహ్మణ్యంగారు ఆ సభకు అధ్యక్షత వహించిరి. శ్రీ అన్నదాత ఆదినారాయణయ్యగారు శివాజీ జీవితమును గూర్చి ఉపన్యసించిరి. హిందూ సేవాసంఘమువారి తరపున శివాజీపటమునకు ఉత్సవము జరిగెను.

బాపట్ల

ఏప్రిల్ 29:—శ్రీయుత విద్యానిలయ మిడిల్ స్కూల్ వార్షికోత్సవము, ప్రధానోపాధ్యాయుడైన కందాళ హనుమంతరావు పంతులుగారి అధ్యక్షతక్రింద ఈ నెల 27, 28 వ తేదీలలో జయప్రదముగా జరుపబడెను శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ సభను ప్రారంభించిరి.

కీ. శే. శ్రీమతి వెలగపూడి సరస్వతమ్మ జ్ఞాపకచిహ్నముగా ఎన్. పద్మావతమ్మగారు వస్తుప్రదర్శనమును తెరచిరి. సుబ్బరావుపంతులుగారు, పాఠశాల తరపున మాట్లాడుచు, రాబోవు సంవత్సరములో 5 వ తరగతి, 4 వ ఫారము ప్రవేశపెట్టెదమని చెప్పిరి. అందుకుగానువలయు ధన సహాయమును ప్రజలను కోరిరి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలైన, అత్తిలి స్వరాజ్య లక్ష్మమ్మగారు సాంవత్సరిక నివేదికను సమర్పించిరి.

లేడీడాక్టరు, జోసెఫ్‌గారు ఫోటోలలో గెలుపొందిన బాలికలకు బహుమతులు పంచిపెట్టిరి.

శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు

(మా విలేఖరుల కిచ్చినది)

ధర్మవరం, ఏప్రిల్ 29:

అస్వస్థతగా ఉన్న శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారికి నిన్న సేడు జ్వరము నిలిచినది. ఆహారము పుచ్చుకున్నారు. (స్వ. వి.)

నిడుబ్రోలు

ఏప్రిల్ 27: యీరోజున నిడుబ్రోలు రైలుస్టేషనులో ఇండియను బ్యాంకివారి శాఖ నెలకొల్పబడెను. నిడుబ్రోలు పొన్నూరు పురప్రముఖులును, వ్యాపారస్థులును స్థానికాధికారులును యీ ప్రారంభోత్సవమునకు వచ్చిరి.

పాలకొల్లు

ఏప్రిల్ 26: స్థానిక ప్రేమా మండలి వార్షికోత్సవ సందర్భమున ప్రతిభా ఎమిచ్యూర్సువారి చంద్రగుప్త (హిందీ) నాటక ప్రదర్శనము నిన్నరాత్రి ప్రదర్శింపబడెను. శ్రీ గాడేపల్లి సూర్యనారాయణరావుగారు 'చాణక్య' పాత్రను, శ్రీ చిట్టిరాజుగారు 'మురా' పాత్రను నిర్వహించిరి. ఈ ప్రదర్శనమునకువచ్చిన ఆదాయంలో 116 రూపాయలు స్థానిక ప్రేమా మండలి వారికి విరాళముగా యివ్వబడెను. స్వ. వి.

నరసాపురం

ఏప్రిల్ 27: నర్సాపురం హిందూస్త్రీ పురత్వివాహ సహాయకసంఘ యాజమాన్యమున పెనుగొండ గ్రామ కాపురస్థులు శ్రీ కాశిభట్ల వెంకటశేషయ్యగారి పుత్రిక చి॥ సౌ॥ వెంకట రమణమ్మకును, మాధవరం గ్రామ కాపురస్థులు శ్రీ తెంబర్ల సూర్యనారాయణగారి పుత్రుడు చి॥ నరసింహమునకును నిన్నరాత్రి వితంతు శరణాలయంలో వివాహము అతి వైభవోపేతంగా జరిగెను. స్వ. వి.

పూలసపేట

రెడ్‌క్రాస్ నిధికి 23-4-44 వ చక్కెర మిషన్ జట్టువారికిని పూలసపేట అక్షెటికల్ అసోసియేషన్ వారికిని ఫుట్‌బాల్ పందెము స్థానిక సబ్ కలెక్టర్‌గారను శ్రీ పి. యస్. విశ్వనాథ అయ్యర్‌గారి ఆధిపత్యముక్రింద జరిగినది. పూలసపేట టీమువారు చక్కెర ఫ్యాక్టరీ టీంవారిపై మూడు గోళ్లను కొట్టిరి.

స్థానిక మునిసిపల్ కమీషనర్‌గారను శ్రీ సీతారామయ్యగారి పీడ్కోలు సందర్భమున మునిసిపల్ నౌకరుల సంఘమువారు టీపార్టీని గానించిరి. క్రొత్త కమీషనర్‌గారను జనాబ్ అమీదాలి త్యాబ్‌జీ బహద్దూర్‌గారు నిన్నటి దినము చార్జి నైకొనిరి.

రైతు నాయకునికి శిక్ష

గొల్లప్రోలు, ఏప్రిల్ 25:

పిఠాపురం తాలూకా రైతు సంఘ కార్యదర్శి, మాడభూషి భావనాచారిగారికి పెద్దాపురం డిప్యూటీ మేజిస్ట్రేటు ఆరు మాసములు కఠినశిక్ష విధించెను.

ఆ కేసు అప్పీలులో మూడు మాసముల విడి శిక్షకు త్గించబడెను.

డోన్ (కర్నూలుజిల్లా) ఏప్రిలు 25:—శ్రీ కన్యకాపరమేశ్వరి హైస్కూలు యెజుకేషనల్ కమిటీకార్యనిర్వాహకవర్గము ఎన్నికలలో శ్రీ కోట్రకె పుల్లయ్యశెట్టి ప్రెసిడెంటుగాను, జి. లక్ష్మీనారాయణశెట్టి వైస్ ప్రెసిడెంటుగాను, శ్రీ కృష్ణమూర్తిశెట్టి ట్రెజరరుగాను, బి. రుద్రయ్యశెట్టి సెక్రటరీగాను, శ్రీ రాజా వెంకటరమణయ్యశెట్టిగారిని జాయింటు సెక్రటరీగాను మరి 6 సరు మెంబర్లను కూడా పోటీలు లేకుండా ఎన్నుకోబడినారు. యీ సంవత్సరము జూన్ నెలలో స్కూలు తెరచులోపల సదరు స్కూలులో 5 వ ఫారం తెరచుటకు కమిటీవారు పర్మిషన్ వారి పంపుతున్న దరఖాస్తులపై వుత్తర్వులు పొంది సదరు తరగతులకు కావలసిన ఓల్ డింగును, పరికరములను సమకూర్చ నుద్యుక్తులైయున్నారు.

తిరుపతి

ఏప్రిల్ 27: తిరుపతి దేవస్థాన ఉన్నతపాఠశాల 58 వ వార్షికోత్సవము నిన్న దేవస్థాన కమిష్నర్ శ్రీ బండి. శ్రీహరి రావునాయుడుగారి అధ్యక్షతక్రింద జరిగెను. శ్రీ యం. మల్రాంరెడ్డిగారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్షిక నివేదికను సమర్పించిరి. అధ్యక్షులు బాలబాలికలకు బహుమతులు పంచిపెట్టిన పిదప, పాఠశాలమొక్క పనలను ప్రశంసించిరి. ఈ పాఠశాల త్వరలో మొదటి తరగతి కళాశాలగా మారపోయుందని తెల్పిరి.

బాలికలకు సంగీత పోటీ జరిగెను. దేవస్థాన ఉన్నతపాఠశాల జూనియర్ నాట్యమండలివారు 'భక్త మార్కండేయ' నాటకమును తెనుగులో ప్రదర్శించిరి.

యమపాత్ర ధరించిన నరసింహమూర్తి మొదటి బహుమానము, నారదపాత్ర ధరించిన శ్రీ కే. ఉమాపతి రెండవ బహుమానము, మార్కండేయపాత్ర వహించిన శ్రీ శ్రీనివాసు మూడవ బహుమానమును పొందిరి.

విషమువల్ల మరణము

బాపట్ల, ఏప్రిల్ 29:

నాగులుప్పలపాడు పోలీసుస్టేషనుకు చెందిన రంగప్పనాయుడుగ్రామ కాపురస్తుడు తమ్మాటి కనకయ్య నిన్న ప్రొద్దున విషఘటాహారము తిన్నాడన్న అనుమానము మీద చీరాలఆసుపత్రిలో ప్రవేశపెట్టగా 10 నిమిషములకే ప్రాణములు కోల్పోయెననియు, అదేకారణముచే హాస్పత్రిలో ప్రవేశపెట్టబడ్డ పోలమ్మ అను ఆమెయు ఆమె 8 నెలల పుత్రుడును కొంచెము నెమ్మదిగా యుండినట్లును వార్తలు తెలియవచ్చుచున్నవి. ఈసంగతి అకస్మాన్నాస్పదముగా యున్నందున పోలీసువారు విచారణ ప్రారంభించిరి.

కటకం ఆదిఆంధ్రసభ

కటకం, ఏప్రిల్ 26:

శ్రీ సోమయాజుల వెంకటరామమూర్తిగారి అధ్యక్షతక్రింద ఆంధ్రసేవాసంఘమువారియాజమాన్యమున రామమందిరమున నేడు ఆది ఆంధ్రులసభ జరిగింది.

శ్రీ రామమూర్తిగారిని సభవారికి పరిచయంచేస్తూ శ్రీ వామనమూర్తిగారు ఆంధ్రసేవాసంఘపు ఆశయాలను విపులముగా తెలియజేశారు.

శ్రీ సోమయాజుల వెంకటరామమూర్తి బి. ఎ. యల్. టి. గారు (ప్రధానోపాధ్యాయులు, బరంపురంపట్టణహైస్కూలు) "సంఘబలము"గూర్చి దీర్ఘోపన్యాసమిచ్చిరి.

అ॥ భా॥ పా॥ సం॥ సంఘంలో తెలుగుపత్రికలకు ప్రాతినిధ్యం

శ్రీకాకుళం, ఏప్రిల్ 25:

ఉత్తరవిశాఖ జర్నలిస్టు సంఘసభ్యులు నిన్న శ్రీ జె. రామమూర్తి పంతులుగారి అధ్యక్షతను సమావేశమై వేమవరపు రామదాసుపంతులుగారి మరణమునకు విచారమును వెలిబుచ్చిరి.

ఆంధ్రభాషా పత్రికల తరపున ఒకరినీ అ॥ భా॥ పా॥ సం॥ సంఘమున సభ్యులుగా తెలుపుపత్రికల కష్టనిష్ఠురములను తెలుపుటకు అవకాశముండులాగున, ఆంధ్రపత్రిక సంపాదకులు ఎస్. శంభుప్రసాద్‌గారిని స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నియమించమని అ. భా. ప. సంఘాధ్యక్షులను కోరిరి.

ఆంధ్రపత్రికా రాజములు, బొంబాయి అఖిలభారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘపుపసంఘమువారి శిఫార్సుల ప్రకారము వర్కింగ్ జర్నలిస్టుల అభివృద్ధి కల్గించవలెనని కోరుచున్నారు.

ఆంధ్ర పేపరుమిల్లు వర్కర్లు యూనియను

రాజమహేంద్రవరము, ఏప్రిల్ 28:

ఆంధ్ర పేపరుమిల్లు వర్కర్లు యూనియను ప్రథమవార్షికసభ శ్రీ పి. సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతక్రింద మొన్న జయప్రదముగా జరిగెను. శ్రీమతి పందిరి జగదాంబగారు, సి. ప్రభాకర్‌గారు సి. బాలాజీదాసు, యం. యల్. నరసింహంగార్లు సభలో ఉపన్యసించిరి.

శ్రీయుతులగు పి. సోమరాజు సి. ప్రభాకరంగార్లను అధ్యక్షులుగను జనరలు కార్యదర్శిగను సభవారు ఎన్నుకొనిరి. స్వ. వి.

అనంతపురం ఆహారసంఘ సమావేశము

ఏప్రిలు 29: మొన్నటినం జిల్లాకలెక్టరుగారి అధ్యక్షతను జరిగిన ఆహారసంఘ సమావేశములో ఆహారధాన్యమును అధికముగా ఉత్పత్తిచేయు విషయమును గురించియు, ఆ విషయమై రైతులకర్గమునకు ప్రబోధించుటను గురించి ఎక్కువగా చర్చింపబడెను. రైతులు తమ భూములలో పరభాగమైనను ఆహారధాన్యోత్పత్తికుపయోగించవలెననియు, వారికి కావలసిన కొరమట్లు సులభముగా లభింపచేయవలెనని ప్రభుత్వమును కోరుచు తీర్మానింపబడెను.

పత్తిరాత్గించు ఉద్దేశముతో ఎగుమతి నిషేధింపవలెననియూ తీర్మానించిరి.

ధాన్యం ఎగుమతిచేసినందుకు జరిమానాలు

మదనపల్లి, ఏప్రిలు 29:

కడపజిల్లా పులివెందల తాలుకాకు చెందిన యస్. పీరప్ప, యస్ నరిగన్న అను నిద్దరికిని పర్మిటిలేకుండ బియ్యం ఎగుమతి చేయుచుండికని మదనపల్లి సబ్‌కలెక్టరు శ్రీ కె. యస్. వెంకట్రామనగారు డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు సెక్షను 81 క్రింద 50 రూ. 75 రూ. జరిమానా విధించిరి. (స్వ వి)

గుంటూరు

ఏప్రిల్ 29: గుంటూరుజిల్లా ఉపాధ్యాయ సంఘపు ఎన్నికలు నిన్న శ్రీ బి. రామచంద్రరావుగారి అధ్యక్షతక్రింద జరిగాయి.

(1) మంత్రిప్రగడ సాంబశివరావు ఎం. ఎ. (రిటైర్డు ప్రొఫెసరు) అధ్యక్షులుగాను, (2) మందపాటి సూర్యారావు బి ఎ. ఎల్. టి. కార్యదర్శిగాను, (3) ఆర్. వి. సుబ్బరావు సహాయ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

నోటీసు

పిఠాపురం యెస్టేటు యిలాకా పిఠాపురం తాణాలోని పిఠాపురం గ్రామంలోనున్ను రామచంద్రపురం తాలూకా ద్రాక్షారామ సబుడి॥ను కాజులూరు గ్రామంలోనున్ను ది 5-4-1933 తేదీ గల ట్రస్టు డీడు ప్రకారము తమకుమార్తెగారైన లేటుమేకా భావయాంబాదేవిగార్కి దఖలుపర్చబడి దర్మిలాను ది 8-11-40 తేదీ గల ట్రస్టు డీక్లరేషను డీడుప్రకారం తమదౌహిత్రుడు గారైన శ్రీరాజామేకా మోహనకృష్ణ అప్పారావు బహద్దరువారు మైనరైనందున్ను వారితరపున ట్రస్టీ & గార్డియన్ శ్రీ పిఠాపురం మహారాజావారి స్వాధీనహక్కు భుక్తులలో నున్నటువంటిన్ని యీదిగువ షెడ్యూలు దాఖలా భూములు సాలినా అందుకు చెల్లవలస్సిన ఎస్టేటు, గవర్నమెంటు పన్నులు చెల్లించుకునే పద్ధతిని, శ్రీ తూర్పుగోదావరిజిల్లా కోర్టువారి ఫైలు O. P. 11 లో కోర్టువారు యిచ్చిన అధికారము ననుసరించి సదరు భూములకు ఎదురుగా నోటుచేయబడిన స్థలములయందున్ను, ఆయాతేదీలలో మధ్యాహ్నము 3 గంటలకు Estate Assistant Dewan గారి వల్ల బహిరంగముగా వేలము వేయించబడును, కావున కావలసినవారు, ఆయాతేదీలను, ఆయాస్థలములకు వచ్చి పాడుకోవచ్చును. వివరములు కావలసినవారు పిఠాపురం తాణా తాణేదారు కాకినాడ తాణా తాణేదార్లవద్దగాని పిఠాపురం హుజూరు ఆఫీసులోగాని తెలుసుకోవచ్చును.

షెడ్యూలు.

పిఠాపురం గ్రామం తాలూకు వేలము తేదీ. 5—5—44 మధ్యాహ్నం 3. గంటలకు స్థలము:—పిఠాపురము కోటలో.

				Ac.	Cents	
No. 1 Block S No.	713-1A	మెర్క	యీనాం	4	09	
	713-2A	పల్లం	,,	10	30	
				14	39	
	713-1B	మెర్క	,,	6	28	
	713-2B	పల్లం	,,	5	30	
				11	56	
			Total	25	95	
No. 2 Block ,,	708	మెర్క	యీనాం	3	69	
	719	పల్లం	,,	16	52	(కరపవారియీనాం
				20	21	
No. 3 Block ,,	714-1	పల్లం	జిరాయితీ	6	18	(అమీనుకొడ్డి పంపు)
	724-2	మెర్క	,,	0	24	
	717-2	పల్లం	,,	2	06	
				8	48	
	718	పల్లం	,,	12	28	(గోపాలరాయుని
				20	71	పంపు)
No. 4 Block ,,	765-1	పల్లం	జిరాయితీ	10	16	ఆవంత్సవారిపంపు
	765-2	,,	,,	4	32	
	772	,,	,,	8	36	
				22	84	
No. 5 ,, ,,	761	,,	,,	9	17	పాడికొడ్డి
	785	,,	,,	0	88	
	784	,,	,,	2	90	
				12	45	
No. 6 ,, ,,	235	మెరక	,,	2	56	(కస్తూరివారిపంపు)
	239-1A	పల్లం	,,	6	70	
	241-1	,,	,,	3	58	
				12	84	
	240-1	మెరక	,,	3	28	
	239-1B	పల్లం	,,	4	70	
	241-2	,,	,,	4	05	
				11	98	
				21	82	

2. కాజులూరిగ్రామం తా॥ వేలము తేదీ 8—5—44 మధ్యాహ్నం 3 గంటలకు స్థలము:—కాకినాడ తాణాకచ్చేరివద్ద.

గవర్నమెంటు జిరాయితీ పల్లంభూములు.

సర్వే నెం.	విస్తీర్ణ	సర్వే నెం.	విస్తీర్ణ
215/1	0-43	176-2	3-71
219-1	1-16	182-2	0-83
214-1	0-10	186-3	0-03
115-5	0-20	190-1	5-54
174-3	1-66	191-5	0-74
115-12	0-24	202	10-69
155-2	0-78	211-1	0-78
4	2-34	214-2	0-91
156-1	3-17	238	18-04
157-2	0-47	173-1	2-52
157-11	2-58	117-1	2-09
158-1	4-98	118-3	2-70
159-7	3-24	119-1	1-05
160-3	0-87	119-12	0-87
161-1	8-92	239	1-43
174	4-58		90—53
175-3	1-04		

(Sd) P. RANGABRAHMARAO,
For Maharajah of Pithapuram (Trustee & Guardian to Sree Rajah Meka Mohana Krishna Apparao Bahadur.)

1-5-1944
Pithapuram



మనకు కావలసినంత శక్తిగల పిల్లలు మాత్రమే బలముగాను, ఆరోగ్యముగాను వుండగలరు. తక్కిన వారి సంగతి అంటారా.....ఏ పనిచేసినా "పున్నకొంచెం శక్తిదూడా కోల్పోతూ వుంటారు." మీ కుటుంబమునకు సరియైన ఆహారమును శక్తివంతమైన డాల్డాలో వండి తద్వారా ఆరోగ్యవంతులుగానూ, బలవంతులుగాను వుండగలగటానికి తోడ్పడండి. డాల్డా విటమిన్లతో కూడినదై ప్రకృతి సిద్ధమైన ఆహార పదార్థములను యివ్వగలదు. ఇది చిన్నవారికి విపరీతమైన శక్తిని, ఆరోగ్యమును, ధృఢమైన శరీరమును యివ్వగలుగుటలో మిక్కిలి సహాయపడును.

డాల్డా పాకశాస్త్రమను పుస్తకము మీ దగ్గర వుంచుకొనుట ఆవశ్యకము (ఇంగ్లీషులో అచ్చువేయబడినది). 150 వివిధ రకములైన ఇండియన్ తినుబండారములు తయారుచేయు పద్ధతులతో కూడినది! వుపయోగకరమైన విషయములందు గలవు. 4 అణాల బిళ్లలు Dept. C7 P. O. Box 353, Bombay కు పంపుడు.

టిటమిన్లతోనిండిన డాల్డా బలమునకు

అంతయు పాకములతో కూడినదని గ్యారంటీ . . . సీల్లు వేయబడిన టిన్నులలోనే అమ్మబడును 1, 2, 5, 10 పౌన్లు.

HVM. 29-193-40 TL

THE HINDUSTAN VANASPATI MANUFACTURING CO., LTD.

కొద్ది ప్రతులు ప్రింటుకాబడినవి. త్వరపడుడు.

— అనుభవ —

హోమోపతి పశువైద్యచింతామణి

గ్రంథకర్త:—డాక్టరు బి. యల్. నారాయణరావు, (మానవజంతు వైద్యులు).
పీఠికకర్త:—డా॥ లంక రామారావు (ప్రిన్సిపాల్ H. M. కాలేజి, కాకినాడ)

ఇది శాస్త్రసమ్మతమునను, అనుభవపూర్వకమునను, వ్రాయబడిన అమూల్య గ్రంథము. ఇందు హోమోపతి చికిత్సలేగాక, ఆంగ్ల, ఆయుర్వేద చికిత్సలును తెలుపబడినవి. నోరులేని పశుజాతికి నిరపాయకరమగు చికిత్స చేయవచ్చు, ప్రతి హోమోపతి, ఆయుర్వేదవైద్యునకు అత్యావశ్యకమైన గ్రంథరాజము. హోమోపతి మెడికల్ కాలేజివారి పాఠ్యగ్రంథము. దీనివెల రు 4-0-0 లు. హోమోపతి మెడికల్ హాల్, పోలవరం, S O. కింతాడకోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

"ధాన్యం బజారులోకి రావటం లేదు"

గుంటూరులో ప్రజలకు యిబ్బందులు

గుంటూరు, ఏప్రిల్ 29:

మా విలేఖరి వర్తక ప్రముఖులకు వెల్లాకుల జాన్యయ్యగారిని ప్రశ్నింపగా, ప్రభుత్వమువారిచే నిర్ణీతమైన ధరలకు వస్త్రాలు అమ్మకమునకు మార్కెటులు రావడము లేదనియు, 6 రోజులకంటే పైనుమిల్లులు పనిచేయుటలేదని చెప్పారు.

దీనికి మార్గమేమన వస్త్రబస్తా రూ. 12-0-0కు బియ్యపు బస్తా రూ 25-4-0కు అమ్మిన యెడ, బియ్యమునకు ఏ కొరతి యుండదని చెప్పారు.

నిన్న జిల్లా కలెక్టరు భాస్కరరావు గారి ఉత్తరువు ప్రకారము రెవిన్యూ ఉద్యోగస్థులు అక్రమముగా దాచిపెట్టిన వస్త్రములనుండి 200 బస్తా బియ్యము పట్టుకొని, కోఆపరేటివు స్టోర్సు కిచ్చారు.

(స్వ. వి)

నెల్లూరులో రేషనింగ్

నెల్లూరు, ఏప్రిల్ 29:

నెల్లూరులో రేషనింగ్ లెక్కలు పూర్తి అయినవి. రేషనింగ్ కార్డులుకూడా వ్రాయుచున్నారు. ఈ లెక్కల ప్రకారము 13,701 కుటుంబములున్నవి. ఇందు బాల బాలికలు 14,780 మంది, పెద్దవారు 49,316 మంది, కల్లు 64,096 మంది జనాభాప్రజ లేవనది గవర్నమెంటు ఉత్తర్వు ప్రకారము యూనిట్ అనగా ¼ శేరు (పావుశేరు) దినమునకు నెలూరు కొలతల ప్రకారము 28,353 శేర్లు బియ్యము ఖర్చుఅగును దినమునకు 25¼ పుట్ల బియ్యము కావలసియుండెను. రేషనింగ్ నెలూరులో మే నెల 14 తేదిగాని, 21 తేదిగాని అమలునందు పెట్టెదరని తెలియుచున్నది

చిత్తూరు తాశీల్దారు లంచం కేసు

డిఫెన్సు సాక్ష్యము

చిత్తూరు, ఏప్రిల్ 29

చిత్తూరు ధాన్య కంట్రోలు తాశీల్దారు శ్రీ వాపయ్యనాయుడుగారిపై నేరబడిన లంచం కేసులో చిత్తూరు డివిజనల్ మేజస్ట్రేటు శ్రీ పట్టాభి ఇ. ఎం. ముత్తుగారి దినము డిఫెన్సు సాక్షుల నిద్దరిని విచారించిరి. మొదటి సాక్షి కొన్ని రికార్డులు దాఖలు చేసెను. రెండవసాక్షి సబ్ ఇన్స్పెక్టరు శ్రీరాములు నాయుడుగారు తనపై తెచ్చిన అసత్యపు కేసులో ముద్దాయి తనతరపున సాక్ష్యమిచ్చెననియు ఆ కేసు కొట్టివేయబడెననియు చెప్పెను

విచారణ మరల మే నెల 8 వ తేదికి వాయిదా వేయబడెను.

రైలులో అలారం గొలుసు లాగినందుకు జరిమానా

చీరాల, ఏప్రిల్ 28:

బాపట్ల వాస్తవ్యుడు గడ్డె లక్ష్మీనరసింహం అను నతడు 27-10-42 తేదీ రాత్రి మద్రాసును వెళ్లు ప్యాసింజరులో ప్రయాణముచేయుచు రైలు బాపట్ల స్టేషనర్టు పురం స్టేషన్లమధ్య నడచుచుండగా అకారణముగా బండి గొలుసులాగి బండిని నిల్పెననియు రైల్వేచట్టము, 108 సెక్షను క్రింద ముద్దాయి నేరముచేసెనని రైల్వే పోలీసువారు పై వారిమీద కేసునుదాఖలు చేసిరి. ముద్దాయి గొలుసు లాగితినని అంగీకరించిరి కాని తోడిప్రయాణికుడు తాను కూర్చొనుటకు స్థలము యివ్వనిరాకరించెననియు ఆందుచల్ల తనకు గట్టియుత్తరములేక గొలుసు లాగితిననియు, అందుచల్ల తాను నేరము చేయలేదనియు వాదించెను. ఈ వూరి మేజస్ట్రేటుగారు కేసు విచారించి ముద్దాయి నేరస్థుడని నిర్ణయించి 50 రూపాయలు జరిమానా విధించెను.

(స్వ వి.)

వేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను యోగులను సేవించి విజ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీ భాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి రచించినారు దళసరికాగితాలు. కాలికో బైండు. రు 6-0-0 ముందే పంపి రైస్టేషన్ పేరు తెలుపువారికి ఖర్చులు మేమే భరించి పుస్తక మంపెదము

సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి, అని వ్రాసేది.

నాన్‌కో

రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.

ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది.

మీ టైర్లు, కాన్వాసుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్‌కో రబ్బర్ వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకొనండి.

"లాభంలేదు! నాశక్తి ఉడిగింది!"



నేను పూర్తిగా అలిసిపోయినాను. సరిగాఆడలేను. నామీలంగా నీఆటకూడా పాడవుతుంది అని తనస్నేహితుడికి చెప్పగలవాడు నిజాయితీ మనిషి. ఆటవంటైర్యం మీకున్నదా? మీ శక్తి యావత్తూ ఉడిగిపోయిందని మీ ఆఫీసు యజమానితో అనలు చెప్పగలరా?

రేపటికల్లా మరోమనిషికండి!

అలంబిక్‌వారి నెర్వికోన్ మిమ్ము ఇటువంటి దుర్గతినుండి తప్పక రక్షించగలదు. ఇంతకంటెకూడా ముఖ్యమైనదేమంటే, నిస్సత్తువ ఎర్పడి మీ ఆరోగ్యం భగ్నంఅయే చిహ్నాలు కనిపించినస్థితిలో అది మీకు నూతనారోగ్యమూ, శక్తి చేకూర్చగలదు. అది నరాలను సరిచెయ్యటంలో పెట్టిందిపేరు గనుక "నరాల మీద జీవించటం" అనే దుస్థితిని సరిచెయ్యగలదు దుగ్ధత ఏర్పడేవరకూ అశ్రద్ధచేయక మీ ఆరోగ్యంలో లోపం కలిగినట్టు తోచివెయిరం వెంటనే నెర్వికోన్ పుచ్చుకోటం ప్రారంభించి దానితోపాటు అధికంగా విశ్రాంతికూడా తీసుకోండి

నెర్వికోన్

నిస్సత్తువను హరించి బలంచేకూర్చును

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లిమిటెడ్. బరోడా

AL 214

కొత్తచట్టంక్రింద పని చేయటం దుస్సాధ్యం

ప్రభుత్వానికి కాకినాడ పురపాలకసంఘం జవాబు

సంఘాన్ని రద్దుచేయడమే మంచిది

కాకినాడ, ఏప్రిల్ 29.

నిన్న సాయంకాలము రెవన్యూ డివిజనలు ఆఫీసు శ్రీ చెలికాని వెల్లారావుగారి యధ్యక్షతక్రింద కాకినాడ పురపాలకసంఘసమావేశము జరిగెను 22 మంది కౌన్సిలర్లు హాజరయిరి మ్యునిసిపలు కౌన్సిలు బాధ్యతలు పరిగి నెరవేర్చినందున ఎందుచేత ఒక సంవత్సరకాలం రద్దు చేయకూడదో 15 రోజులలో తెలియచేయ వలసినదిగ కోరుచు ప్రభుత్వము వారు పంపిన ఉత్తరువుపరించి చర్చ జరిగెను

ఇంతకముందు చేర్‌మెన్ శ్రీ పైడా వెంకట నారాయణగారు విషయము లన్నియు తేటతెల్లముగచెప్పి కౌన్సిలుపై నిందారోపణ చేయదగదెమియు లేదనియు, బాధ్యత అంతయు ప్రభుత్వము వారిది, వారి తాఖీదారులది అయియున్నదని నిరూపించిరి.

ఆ విధముగ నొక 4 పేజీల తీర్మానమును శ్రీ పైడా వెంకట నారాయణగారు, ప్రతిపాదించిరి. శ్రీ ఎం. వి. వి. కె. రంగాచార్యులుగారు బలపరచిరి. తీర్మానమునకు అనుకూలురు 18 మంది వ్యతిరేకులు 1 రు తటస్థులు, 3; తీర్మానము అంగీకరింపబడెను.

తీర్మానము

జిల్లా మునిసిపాలిటీల సవరణ చట్టము అమలులో నున్నంతకాలము కౌన్సిలు వుండి ప్రయోజనంలేదు. ప్రజానుకూలముగ విధుల సక్రమముగ నెరవేర్చుట అసంభవము ప్రభుత్వ ఏజన్సీగా పనిచేయుటయెడ యీ కౌన్సిలు తీవ్ర అసమ్మతి నిరసన తెలియ జేస్తూంది. అందుచేత కౌన్సిలును రద్దుచేయవలసినదిగ ప్రభుత్వమువారికి సలహానిచ్చుటకు తీర్మానించుచున్నాము.

వైశాఖమునకు ఎన్నుకోడంలో కౌన్సిలు బాధ్యత నిర్వహించలేదని ప్రభుత్వమువారంటున్నారు. మ్యునిసిపాలిటీల సవరణ చట్టము స్థానిక స్వపరిపాలన 'తమాషా' క్రింద చేసేసింది, యిట్టి పరిస్థితులలో ఆత్మగౌరవము కలిగిన ఏ కౌన్సిలూ నైనా మన్‌ను ఎన్నుకొనజాలదు.

పురపాలకసంఘం ఆర్థికంగా తన బాధ్యత నిర్వహింపలేదనే విషయానికి సభవారు తీర్మానములో సమాధానము లొసగిరి.

"అందుచేత కౌన్సిలును రద్దుచేయవలసినదిగ ప్రభుత్వమువారికి సలహాయిచ్చుటకు తీర్మానించుచున్నాము." అనే వాక్యము తీసివేయవలసినదిగ శ్రీ పులవర్తి ఛెనులింగమూర్తిగారు సవరణ తెచ్చిరి. శ్రీ దంటు సూర్యారావుగారు బలపరచిరి. సవరణ వీగిపోయెను. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర ఎంప్లాయీస్ సంఘం

బెజవాడ, ఏప్రిల్ 26.

ఆంధ్రరాష్ట్ర ఎంప్లాయీస్ యూనియన్ తృతీయ సమావేశము బెజవాడలో శ్రీ మోపిదేవి రామమూర్తిగారి అధ్యక్షతను జరిగెను. ఈ సభకు రాబోవు సంవత్సరమునకు ఈక్రిందివారిని ఎన్నుకొనిరి. కొప్పరపూరి సత్యనారాయణగారు (అధ్యక్షులు) కాకరపర్తి సుబ్బారావు, మోపిదేవి శ్రీరామమూర్తి (ఉపాధ్యక్షులు) రాయవరపు సుబ్బారావుగారు (కార్యదర్శి) నైమగం వెంకట సుబ్బారావుగారు (కోశాధిపతి).

ప్రభుత్వమువారు నిర్ణయించిన కరువు భత్యం పాపు ఎంప్లాయీస్ కు కూడా ఇప్పించుటకు ప్రభుత్వమును కోరి.

ఆంధ్రదేశములోగల గుమాస్తాల విషయం తెలుసుకొనుటకు ఒకసంఘమును ఏర్పరచిరి. ఇంగ్లండులో వలెనే మనదేశమందును సంఘజీవనోపాధి చట్టములు చేసి అందరికి వర్తించునట్లు చేయవలెననికోరి

కృష్ణాజిల్లా హోమియోపతీ వైద్యసంఘం

కృష్ణాజిల్లా హోమియోపతీ మెడికల్ ఎసోసియేషనువారు బెజవాడలో డా॥ వి. యస్. రామబ్రహ్మంగారి అధ్యక్షతను సమావేశమై ఈ క్రిందివారిని రాబోవు సంవత్సరమునకు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనిరి.

వి. యస్ రామబ్రహ్మంగారు (అధ్యక్షులు) టి నారాయణమూర్తిగారు. వుపాధ్యక్షులు, గావిరాజు వెంకటేశ్వరరావు కార్యదర్శి ఇంకను కొంతమందికార్యనిర్వాహక వర్గమును ఎన్నుకొనిరి.

తిరుపతి

ఏప్రిలు 30: ప్రభుత్వమువారు రేణిగుంట పంచాయతీబోర్డు అధ్యక్షులైన శ్రీ నరసింహారెడ్డిగారిని తీసివేసిరి. వారి స్థానే శ్రీ వి. వి. శ్రీనివాసులు రెడ్డిగారు అధ్యక్షులుగా యెన్నుకోబడిరి. (స్వ వి.)

తిరుపతి పురపాలక సంఘవివాదములు

అధ్యక్షుని తొలగింపవలెను సూచన

తిరుపతి, ఏప్రిల్ 29:

ఈదినము మధ్యాహ్నము తిరుపతిపురపాలకసంఘసమావేశము ఉపాధ్యక్షులు శ్రీ ఎ. హెచ్. అబ్దుల్ మజీద్ సాహెబ్‌గారి అధ్యక్షతక్రింద జరిగెను అందులో శ్రీ ఇ. లక్ష్మీపతిశెట్టిగారు మరి 8 గురు తెచ్చిన క్రిందతీర్మానము చర్చింపబడెను.

"ఈ పురపాలకసంఘపుఉపాధ్యక్షులు తనకు చట్టప్రకారము యివ్వబడిన కార్యములను చేయుటకే వీలులేకయుండుటవలన్నూ, ఆ పనులన్నిటిని వైస్ చైర్మన్‌గారు మాదు మండుటవల్లనున్నూ, సదరు చైర్మనుపు బదులుగా వారే యొక చేర్మనును నియమించవలెనని మిల్లాకలెక్టరువారిని కోరుచు ఒక ప్రతిపాదనను గానించి

శ్రీ కె. బాబు టి. కె. దొరస్వామి అయ్యంగారు మరి 7 గురు సభ్యులు సదరు ప్రతిపాదన శాస్త్రీయమైనదిగాదని ఆక్షేపించిరి. అగ్రాసనాధిపతి ఆ సూచనలను అంగీకరించి ప్రతిపాదనను త్రోసివేసిరి.

వెనుక చేసిన తీర్మానమును రద్దుపరచి యింటిపన్ను, వృత్తి పన్ను అప్పీలు అర్జీలను పరిష్కరించుటకు మరి యొక కమిటీని నియమించవలెనని మరియొక తీర్మానము చర్చకు వచ్చెను.

శ్రీ వి. సుందరరాజులునాయుడుగారు యీ ప్రతిపాదన అశాస్త్రీయమైనదని ఆక్షేపించిరి అగ్రాసనాధిపతులు దీనిని స్వీకరించి తీర్మానమును త్రోసివేసిరి. స్వ వి

సంస్కరణ వివాహము

గుంటూరు, ఏప్రిలు 29.

స్థానిక కాంగ్రెసు ప్రచారకులగు పుల్లాజొట్టి సీతారామయ్య, నేడు శ్రీ ఇటికాల కృష్ణమూర్తిగారి కూతురు అన్నపూర్ణ దేవి (బాల వితంతువు) పాణిగ్రహణమును గావించిరి. వున్నవ లక్ష్మీనారాయణ వున్నవ లక్ష్మీబాయమ్మగార్లు వివాహ మహోత్సవము శాస్త్రోక్తముగా జరిపారు. కాంగ్రెసు అభిమానులు, మిత్రులు చాల మంది హాజరయి, వధూవరులను ఆశీర్వదించారు.

నూలు లభించటం లేదు

చేనేతపారిశ్రామికుల అవస్థలు

నిడుబ్రోలు, ఏప్రిల్ 28

చెన్నరాష్ట్ర చేనేతపారిశ్రామికుల సంఘ ప్రధాన కార్యదర్శి గారైన శ్రీ ప్రగడ కోటయ్యగారి ప్రకటనగావించుచున్నారు.

ఇటీవల మద్రాసు ప్రభుత్వమువారు ఒక ప్రకటన చేయుచూ, చేనేతసహకారసంఘములకు ఎప్పటివలనే చౌకధరలకు నూలు సప్లయిచేయుచూ చేనేతపారిశ్రామికులకు సహాయపడుచున్నామని వెల్లడించిరి రాష్ట్రములోవున్న చేనేతసహకారసంఘాలు 225. ఇందులో పరిచేస్తున్న మగ్గాలు 20 వేలకు తక్కువే రాష్ట్రములో 3 లక్షల మగ్గాలు దినమగ్గాలున్నవి 3 లక్షల మగ్గాలలో 20 వేల మగ్గాలు ఏపాటి. నేడు నూలురంగుల వ్యాపారములో విపరీతముగా దొంగమార్కెట్టు సాగుతుంది. ఎవరు పోయి అడిగినా వర్తకులు నూలును బైటపెట్టుటలేదు. చాటుగా సీలింగురేట్ల కంటె అధిక మొత్తాలను చెల్లించుకొన్న వారికిమాత్రం బరాడ్డి అరలడ్డి నూలు లభిస్తూవుంది నూలుసరఫరా ప్రభుత్వపు సొంత డిపోల ద్వారాగాని, సహకారసంఘాలద్వారాగాని నిర్ణీతపుధరలకు చేయించమని చేనేత పారిశ్రామికులు చేస్తున్న ఆందోళన అరణ్యరోదనగా పరిణమించుచున్నది ఇప్పటి కప్పుడే నూలు లభించక, పలుప్రాంతాలలో కండకొలది మగ్గాలు పనిలేకుండా వున్నాయి

గుంటూరు జిల్లాలో వున్న 26 చేనేత సహకార సంఘాలకు నూలు సరఫరాచేయవలసియున్న తెనాలి సహకార వస్త్రాలయంలో ఒక గజము తెల్పునూలు లేదు. ప్రభుత్వమువారు వెల్లడించినట్లుగా సహకారసంఘాలలోని చేనేత పారిశ్రామికులకు కూడా నూలులేకుండా వుంది

ప్రభుత్వమువారు ఎప్పటికప్పుడు మాట లబ్దారా చేనేత పరిశ్రమ సమస్యను పరిష్కరించుచున్నట్లు వుందిగాని, క్రియలో యేమీ కనబడకుండా వుంది.

ఈ అదునున చేనేత పారిశ్రామికులకు అందరికి నూలు సరఫరా చేయుటకు ప్రభుత్వమువారు పూనుకొననిచో పరిస్థితి విషమించగలదని భయపడుచున్నాము.

శ్రీ పుష్పగిరి పీఠము

శ్రీ పుష్పగిరి జగద్గురు శంకరాచార్య స్వాములవారు పల్లెపాడు తాలూకా రెంటపాళ్లలో లేటు శ్రీ మదభినవవిద్యానృసింహ భారతీస్వాములవారి సమాధిపై శివలింగప్రతిష్ఠ తారణనామ సం॥ వైశాఖ శు 10 బుధవారం మొదలు వైశాఖ శు 12 శుక్రవారం (5-5-1944) తో పూర్తి అవుదరు. (సు. వి.)

వస్త్రధరలను పెంచాలి

హైదరాబాదు, ఏప్రిల్ 29

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి కొండా లక్ష్మీప్రసాదరావుగారు ఈ క్రింది ప్రకటనను విడుదలచేస్తున్నారు.

మద్రాసు రాష్ట్రము తీసుకొన్న అధికారాలను పురస్కరించుకొని కృష్ణా గుంటూరు జిల్లా కలెక్టర్లు వస్త్ర, బియ్యాల ధరలను నిర్ణయించారు కాబట్టి వస్త్రాలకూ బియ్యానికూ ఎక్కువ వ్యత్యాసం లేదు గాని కృష్ణా గుంటూరులో చాలా అధికంగా వున్నవి బియ్యం ధర 216 పౌ॥ బస్తా 1 కి రూ. 24—4—0 ఈ విధంగా వస్త్ర ధర 166 పౌ॥ బస్తా 1 కి రు 10-4-0 మాత్రం ఉన్నది ప్రభుత్వం నిర్ణయించిన లాభం 0-12-0 పోను కూడా వస్త్రపు ధరలు 11-0-0 లు ఇవ్వవచ్చును. కాబట్టి 166 పౌ వస్త్రబస్తా 1 కి రు 11-0-0 లుగా ధర నిర్ణయించవలెనని ప్రభుత్వమును కోరుచున్నాను

ఈ వ్యత్యాసమున్నందునే, గుంటూరు నెల్లూరు జిల్లాలలో రైతులు బియ్యాన్ని అడియేసప్లయి జేయవచ్చునని, అట్లు రైతులే బియ్యంగా చేసుకొనుటకు ధాన్యం మిల్లులు కమాండీరుచేసి యివ్వబడునని అంగీకరించబడ్డది. వస్త్రధర రు 11-0-0 లకు పెరుగువరకూ కృష్ణాలో మిల్లు సౌకర్యాలు రైతులకు కల్గజేయవలెను.

మదరాసు ధరలు

మదరాసు, మే నెల 1:

పేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుపోస్టు గిడ్డంగులు) క్రొత్తరకం పెసినపప్పు డిటో అఫీసువెల 68-10-0: 72-0-0 పేరుపెనగ మామూలు (ఇంగ్లీసు కాండి 500 పౌనుగలది) 1 కి చెక్కురకం 160-0-0 ఎక్సుపెల్లర్ పేర్పుటాక్సుతోవహా 166 0-0 లు 167-0-0 పెంకాయ మామూలు 38 పౌనుగల డబ్బా 1 కి 17-0-9 కొబ్బరికాయలు (పిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (బుల్ బిలెరర్) ఎక్సుపెల్లరు పవ్ ఇంగ్లీసు కాండి 500 పౌనుగలది 11 ప రకం 202-0-0:

నక్కెరు: కొప్పెరు 48-3-3. 49-8-3.

బంగారు, వెండి: పసరసు 1-కి (టోకుధర) 52-4-0: పేపరసు 1 కి (చిల్లరధర) 52-6 0 పెట్లాబంగారు తులం 76 4-0: గోల్డు మోహరు 1 కి 75-0-0: పేమ వెండి తులం 100 కి (రెడ) 140-4-0: తులంవెండి 1 కి 1-7-0.

స్వదేశీ మిల్లునూలు: మధుర మిల్లునూలు 20" నెం. (10పౌ॥లకట్ట) బూడిదెరంగు స్టాకులేదు 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు 11-5-0 60 నెం II(5పౌనుల) బూడిదెరంగు స్టాకులేదు 80 నెం (5 పౌనుల) 29-12-0

(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు రకము 20½ కంబోడియా (10పౌ॥ కట్ట) 14-12-0: 40 నెం కామధేను (10పౌ॥) 21-12-0. 60 నెం పడుపీదు (5 పౌను) స్టాకులేదు 60 నెం యమ్. కొ॥ రకం (11 వ రకం పౌ॥ 5 కట్ట) 22-14-0 60 నెం. అళగప్ప కొచ్చిన్ (5పౌను. 22-12-0 80 నెం పడుపీదు (5 పౌనుల) స్టాకులేదు 80 నెం యితరరకాలు (5 పౌనుల) 29-0-0: 100 నెం పడుపీదు స్టాకులేదు. దిటో యితర రకాలు స్టాకులేదు.

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, మే 1:

వెండి హాజరు	187-6-0
,, సెటిల్మెంటు వాయిదా	186-6-0
బంగారు హాజరు	74-14-0
,, సెటిల్మెంటు వాయిదా	74-14-0
సవరను	51-8-0

నేటి వర్తితధర

మే వాయిదా	రు. 419-4
జూలై ,,	427-12
సెప్టెంబరు	447-0

రైళ్లు రాకపోకలు

సెంట్రల్ యం.యస్.యం. రైల్వే

1944 సం॥ ఏప్రిల్ నెల 1-వ తేది

బండ్లపేరు	బయలుదేరు వేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	సా. 6 0	ఉ. 9 20
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ 7 50	రా 7 35
నాత్తేరు ప్యాసింజరు	ఉ. 8 50	ఉ. 11 45
,, ప్యాసింజరు	సా. 6 30	రా 7 25
బొంబాయి మెయిలు	రా. 9 0	ఉ. 7 5
,, ఎక్స్‌ప్రెస్	ఉ. 7 30	రా 6 55
రేణిగుంట ప్యాసింజరు	—	ఉ 9 50
బెంగ్లూరు మెయిలు	రా. 8 20	ఉ. 6 30
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ 10 35	మ 5 30
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6 0	రా. 10 0
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 10	ఉ. 5 40
అర్కోణం ప్యాసింజరు	సా. 5 50	—

సెంట్రల్ యస్. వి. రైల్వే

నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా 8 5	ఉ. 6 50
బులకొ. ఎక్స్‌ప్రెస్	రా 7 10	ఉ 7 20
ఎగ్మూరు		
ఇండోర్‌లోయుఎక్స్‌ప్రె	రా 8 20	ఉ. 7 45
తిరునెల్వేలి ప్యా॥	ఉ 6 0	సా. 7 20
మధురపాలెం-ప్యాసిం	రా. 10 51	ఉ. 6 5
కాలేజ్‌లైను		
తిరువెంద్రంఎక్స్‌ప్రెస్	రా 7 30	ఉ 70
బీచి		
కంజీవరంప్యాసింజరు	సా. 5 55	ఉ 9 30

ఆంధ్ర ప్రసిద్ధమైన ఓపన్ వారము

టమిల్ నాడు టాకీస్ వారి

చెంచులక్ష్మి

వెల్లింగ్‌టన్

మౌంటు రోడ్ - మద్రాసు.

ప్రదర్శనాలు రూ॥ లు

గ్యారంటీ బహుమతులు రూ 500 లు పాల్గొనండి

ప్రైజులిస్టు విలువైన వివరములతో ప్రకటింపబడును. మూడు రాజకీయాలనూ, రగ్గినవనూ బహుమతుల కిచ్చుట జరుగును

మనోహరీ కాంపిటిషన్ నెం. 11

రూ. 300 నీలు అస్సగతో సరిపోయిన కూపనులకు.

రూ 200 ఒకటి, రెండు వరుసలుంచిన కూపనులకు.

రిజిస్ట్రేషన్ నీలువేసి డిస్ట్రిక్ట్ రోజ్-ఆపరేటివ్ బ్యాంకులో డిపాజిట్ చేయబడినవి కూపను 0-8-0, రూపాయికి 3 కూపన్లు. మనీలిపు లేదు 15—5—44

	12	

ప్రక్కనున్న కూపనులో ఎటుకూడినగూ మొత్తము 20 - (ముప్పై) రావలెను ఒకసారి ఉపయోగించిన అంకెలు మరొకసారి ఉపయోగించకూడదు. మేనేజరుచేయు తీర్పులకు యిష్టపడు వారే పోటీ చేయవలెను.

ఫలితములు 25—5—44 ఆంధ్రపత్రిలో ప్రచురింపబడును

మేనేజరు, మనోహరీ కాంపిటిషన్స్, కాకినాడ.

A. R. P.

1944—45 సంవత్సరపు దినపత్రికలు 'ఏ' మెడ్యూలు బాధ్యతలను కట్టుబడును, 'బి' మెడ్యూలు బాధ్యతవస్తువులను సప్లయిచేయుటకును, 25-5-1944 గురువారం మధ్యాహ్న 12 గంటలవరకు దినపత్రికముచేసినవారిచే సీలుచేసిన టెండరు తీసికొనబడును మిగతావివరములు, దినపత్రికము చేసినవారికి గ్రాసి తెలిసికొనవచ్చును.

మెడ్యూలు 'ఏ'

గ్రేమజరీ మట్టుము—(విడదీయుటకు వీలగు రెండు పోల్డర్ స్ట్రిప్పులతో)	18035
బ్లూ డ్రిల్లు పార్టులు	19428
గ్లెంగారి టోపీలు	6875
గ్యారిసన్ టోపీలు	144
గ్రేమజరీ బుష్ మట్టులు	82
గ్రేమజరీ బ్లౌసులు	593
బ్లూ డ్రిలు బెల్టులు	254
బ్లూ డ్రిల్లు స్కర్టులు	41
గ్రేమజరీలో వంటవాండ్ర ఆప్రనులు	191

మెడ్యూలు 'బి'

నెవరన్సు సింగిల్	585
,, డబుల్	525
,, ట్రిబుల్	40
డ్రాన్స	68

37, Mount Road, Cathedral, Madras } H C M. McLAUGHLIN, for Director of Civil Defence.

భారతీయ పరిశ్రమల అన్ని శాఖలలో



అజాక్స్

శ్రేష్ఠమైన అజాక్స్ పూతచిత్రిక సాధనాలకు, శ్రేష్ఠత గణింపబడే అన్ని పరిశ్రమలలోనూ గిరాకీ కలిగింది. కొయ్య, లోహము, తోలుపరిశ్రమలు అజాక్స్ పూతచిత్రిక సాధనాలను ఎక్కువగా ఉపయోగిస్తున్నవి.

ప్లింట్ (ఇసుక) గార్నెట్ ఎమెరీ అజాక్స్‌నెట్ వేపరు గుడ్డ డిస్కులు రోల్సు బెల్టులు టేపులు వగైరా., వగైరా.

అజాక్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్. 106, ఆర్మీనియన్ వీధి మద్రాసు.

మేనేజింగు యేజంట్లు: మురుగప్ప అండ్ సన్సు

దక్షిణ ఇండియాలో సోల్ సెల్లింగ్ ఏజంట్లు

మార్షల్ సన్సు అండ్ కో (ఇండియా) లిమిటెడ్

పోస్టుబాక్సు నెం 141 — — — మద్రాసు.

A S.—K. 8

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T.Madras